మిడ్ డే మీల్స్ కు సెంట్రలైజ్డ్ కిచెన్స్ ఏర్పాటు చేయండి..

- తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ రావికంటి పవన్ కుమార్

కోరుట్ల డిసెంబర్ 21 (వుదయం ప్రతినిధి): రాష్ట్రంలోని పాఠశాల విద్యార్థుల కోసం మండలాల వారీగా సెంట్రలైజ్డ్ కిచెన్స్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ రావికంటి పవన్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ప్రభుత్వ పాఠశాలల్లో తరచూ మిడ్ డే మీల్స్ వ్యవస్థలో ఇబ్బందులు ఎదురవుతున్నందున మండల సెంటర్డ్ సెంట్రలైజ్డ్ కిచెన్స్ ఏర్పాటు చేసి విద్యార్థులకు హైజినిక్ ఫుడ్ ని అందించాలని రావికంటి పవన్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు రాష్ట్రంలోని వేలాది పాఠశాలల్లో మౌలిక వసతుల ఇబ్బందుల దృష్ట్యా విలువైన బోధన కాలం వృధా అవుతున్న దృష్ట్యా మిడ్ డే మీల్స్ బాధ్యతల నుంచి హెడ్మాస్టర్స్ ను అండ్ టీచర్స్ ను తప్పించాలని మధ్యాహ్న భోజన ఏర్పాట్లకు వెంటనే ప్రత్యేక వ్యవస్థ ను ఏర్పాటు చేయాలని పవన్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈసమావేశంలో టిఆర్టిఎఫ్ జగిత్యాల జిల్లా ప్రెసిడెంట్ తుంగూరి సురేష్ జనరల్ సెక్రెటరీ గుర్రం శ్రీనివాస్ గౌడ్ టిఆర్టిఎఫ్ నాయకులు విజయ్ ఆనంద్ రావు తూడూరి సతీష్ గౌడ్ గంగుల రణధీర్ కోరుట్ల రాజ్ కుమార్ మంచి కట్ల లక్ష్మీకాంతం సిరాజ్ జీ భూమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

సీనియర్ సిటిజన్స్ సమాజ మార్గదర్శకులు...

- కోరుట్ల ఆర్డిఓ జీవాకర్ రెడ్డి

కోరుట్ల డిసెంబర్ 20 (వుదయం ప్రతినిధి) సీనియర్ సిటిజన్స్ సమాజ మార్గదర్శకులని కోరుట్ల ఆర్డిఓ జీవాకర్ రెడ్డి అన్నారు శనివారం కోరుట్ల డివిజన్ ఆర్డిఓ చాంబర్ లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కోరుట్ల శాఖ అధ్యక్షులు పబ్బ శివానందం ఆధ్వర్యంలో ముద్రించిన 2025 టేబుల్ క్యాలెండర్ ను జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ రచించిన వృద్ధుల సంరక్షణ చట్టం పుస్తకాలను ఆర్డిఓ దివాకర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ 2025 డైరీలను ఆర్డిఓ జీవాకర్ రెడ్డి కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ లకు కోరుట్ల డివిజన్ సీనియర్ సిటిజన్ ప్రతిదులు అందజేశారు ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ అయిన తల్లిదండ్రులను విస్మరిస్తే మూడు నెలల జైలు శిక్షతో పాటు జరిమానా విధించే వీలుంటుంది అన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డిఓ కార్యాలయం ఏవో రాజమణి సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఉపాధ్యక్షులు పి హనుమంత రెడ్డి కోరుట్ల అధ్యక్షులు శివానందం కార్యదర్శి గుండేటి రాజమోహన్ కోశాధికారి నల్లా లక్ష్మీనారాయణ సంయుక్త కార్యదర్శి టి రాజయ్య గంగారాజం తదితరులు పాల్గొన్నారు

22వ వార్డులో బిజెపి నూతన బూత్ అధ్యక్షులు నియామకం...

కోరుట్ల డిసెంబర్ 21 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ 22వ వార్డులో భారతీయ జనతా పార్టీ నూతన బూత్ అధ్యక్షుల నియామకం చేపట్టగా పెట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 22వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాడవెని నరేష్ జిల్లా ఇన్చార్జి యాదగిరి బాబు నా ఆధ్వర్యంలో నూతన బూత్ అధ్యక్షుల నియామకం చేపట్టారు 150 అధ్యక్షులుగా గజ్జి రంజిత్ 1508వ బూత్ అధ్యక్షురాలుగా మాడవేణి స్వప్న లక్ష్మీ 159 బూత్ అధ్యక్షులుగా గోనెల్ల రాజశేఖర్ లను నియమించారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేణి మహేష్ పోతుగంటి శ్రీనివాస్ చెట్లపల్లి సాగర్ పట్టణ ప్రధాన కార్యదర్శి షోరూం పాక శేఖర్ మాడవేణి సురేష్ బొట్ల శివ రాధారపు పుష్పలత రాజారెడ్డి ముత్యాల లత గాలి లతా గాలి విజయ గడ్డం సంధ్య గోనెల మానస కొక్కుల సల్ల తదితరులు పాల్గొన్నారు

తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే...

- జగిత్యాల ఆర్డీవో మధుసూదన్

కోరుట్ల డిసెంబర్ 21 (వుదయం ప్రతినిధి) వయోవృద్ధులైన కన్న తల్లిదండ్రుల పోషణ సంరక్షణ బాధ్యత పిల్లలదేనని విస్మరిస్తే శిక్షార్హులేనని జైలు శిక్ష జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవని జగిత్యాల డివిజన్ ఆర్డీవో వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ పి మధుసూదన్ హెచ్చరించారు శనివారం ఆర్డీవో ఛాంబర్లో వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టం సెక్షన్ 2(బీ) సెక్షన్ 4(1) సెక్షన్ 24 కింద నమోదైన కేసుల్లో కొడుకులు కోడళ్ళు కూతుర్లు మనుమలు ఆర్డీవో ట్రిబ్యునల్ కోర్టు ముందు విచారణకు హాజరయ్యారు విచారణల్లో పెగడపల్లి మండలం దివికొండ గ్రామానికి చెందిన ఏనుగందుల వెంకటి పెగడపల్లి మండలం మ్యాక వెంకయ్యపల్లి గ్రామానికి చెందిన మ్యాక సుగుణమ్మ జగిత్యాల పట్టణంకు చెందిన బొల్లారపు నర్సమ్మ ల ఫిర్యాదులపై వారి కొడుకులను కూతుర్లను కోడళ్లను ఆర్డీవో విచారించారు తమ కుమారుల నుంచి పోషణ వైద్య ఖర్చులు ఇప్పించాలనే కేసుల్లో ఆవృద్ధుల తరపున సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ తన వాదనలు ఆర్డీవో కు వినిపించారు కొడుకులు కోడళ్ళకు, ఆర్డీవో కౌన్సెలింగ్ చేశారు అనంతరం ఆర్డీవో ఫిర్యాదుదారుల కొడుకుల కోడళ్ల కూతుర్ల వాంగ్మూలం లను విని సాక్ష్యాధారాలను పరిశీలించారు అనంతరం సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తు వేధింపులకు గురి చేస్తున్న వారికి నోటీసులు ఇచ్చినా హాజరు కాని వారికి తీర్పులు పాటించని వారికి 6 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమాన విధించే వీలుందని కొడుకులను కోడళ్లను కూతుర్లను హెచ్చరిస్తూ తల్లిదండ్రుల పోషణకు సంరక్షణకు ఆర్డీవో ఆదేశించారు ఈవిచారణ లో ఆర్డీవో కార్యాలయ ఏవో తఫజుల్ హుస్సేన్ సీనియర్ సిటీజన్స్ జిల్లా కమిటీ అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ కౌన్సెలింగ్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం వెల్ముల ప్రకాష్ రావు సీనియర్ సహాయకురాలు పద్మజ ఎఫ్ ఆర్ ఓ కొండయ్య తదితరులు పాల్గొన్నారు

వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కొనసాగుతున్న ధనుర్మాస వేడుకలు...

కోరుట్ల డిసెంబర్ 21 (వుదయం ప్రతినిధి): కోరుట్ల పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం తిరుప్పావై సేవ శ్రీ గోదాదేవి పాశురం కలిసపూజ కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సింహాచారి వైదిక నిర్వహణలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సింహ చారి తో పాటు ఆలయ ఈవో ఎం విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య ఆండాల్ గోష్టి బృందం సభ్యులు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

అయ్యప్ప పడిపూజల పాల్గొన్న సుజిత్ రావు కూన గోవర్ధన్

మెట్ పల్లి డిసెంబర్ 21 (వుదయం విలేఖరి): మెట్పల్లి మండలం వెంకట్రావుపేటలో మెట్పల్లి సహకార సంఘం చైర్మన్ కొమిరెడ్డి తిరుపతిరెడ్డి నివాసంలో శనివారం నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్

అయ్యప్ప స్వామి పడిపూజల పాల్గొన్న జువ్వాడి నర్సింగరావు

మెట్ పల్లి డిసెంబర్ 21 (వుదయం విలేఖరి): మెట్పల్లి పట్టణ 11వ వార్డులో మెట్పల్లి సహకార సంఘం చైర్మన్ కొమిరెడ్డి తిరుపతి నివాసంలో శనివారం నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాల స్వీకరించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు అయ్యప్ప దీక్షా స్వాములు తదితరులు పాల్గొన్నారు

అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న సుజిత్ రావు కూన గోవర్ధన్

మెట్ పల్లి డిసెంబర్ 21 (వుదయం విలేఖరి) ఇబ్రహీంపట్నం మండలంలో గల తిమ్మాపూర్ తండా లో అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా శనివారం టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈకార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నల్లూరి సాగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్ భూక్యా మహిపాల్ నాయక్ బిక్కు నాయక్ దేవేందర్ నాయక్ సంజీవ్ నాయక్ సురేష్ నాయక్ మాజీ ఉప సర్పంచ్ సల్ల సునీల్ టీపీసీసీ సోషల్ మీడియా కన్వీనర్ కట్ట మనోజ్ ముక్కెర శ్రీనివాస్ వెంకట గిరి బైండ్ల శ్రీకాంత్ యండి మహబూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

అయ్యప్ప స్వామి పడిపూజల పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

మెట్ పల్లి డిసెంబర్ 21 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ 11వ వార్డులో మెట్పల్లి సహకార సంఘం చైర్మన్ కొమిరెడ్డి తిరుపతి నివాసంలో శనివారం నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాల స్వీకరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు అయ్యప్ప దీక్షా స్వాములు తదితరులు పాల్గొన్నారు

ధ్యానం యోగాతో మానసిక శారీరక ఆరోగ్యం...

- జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్

కోరుట్ల డిసెంబర్ 21 (వుదయం ప్రతినిధి): సంపూర్ణమైన ఆరోగ్యం కోసం భారతదేశ ప్రాచీన వారసత్వం ఇచ్చిన విలువైన కానుక ధ్యానం యోగా అని వీటితో మానసిక శారీరక ఆరోగ్యం పై పట్టు సాధించవచ్చునని జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అన్నారు అంతర్జాతీయ మొదటి మెడిటేషన్ (ధ్యానం) దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అంతర్జాతీయ మెడిటేషన్ (ధ్యానం) దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీ బిజీ గా ఉండే అధికారులు సిబ్బంది నిత్యం ధ్యానం యోగా సాధనతో తమ ఆరోగ్యంపై పట్టుసాధించన్నారు అధికారులు సిబ్బంది నిత్యం విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు సమర్థవంతంగా సేవలందించగలమన్నారు మిగతా ఎక్సర్సైజ్ లగా కాకుండా ఎక్కడైనా ఎలాంటి వ్యాయామ పరికరాలు అవసరం లేకుండా ఆరోగ్యాన్ని మానసిక సమతుల్యత లభించే ఏకైక మార్గం ధ్యానం యోగ అని అన్నారు యోగా ద్వారా మెరుగైన జీవనం అద్భుతమైన శారీరక మానసిక ఆధ్యాత్మిక ఆరోగ్యం ఉత్తమ ఆలోచనలు కలుగుతాయన్నారు అధికారులు సిబ్బంది యోగాను ధైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చుకోవడం ద్వారా ఆనందకర జీవితాన్ని పొందగలరన్నారు ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ అరగంట పాటు యోగా చేస్తే చాలా వరకూ లైఫ్ స్టయిల్ అనారోగ్యం పాలుకాకుండా ఉండవచ్చునన్నారు ఈ సందర్భంగా యోగ శిక్షకులతో కలసి ఎస్పీ అధికారులు సిబ్బంది ధ్యానం యోగా చేయడం జరిగింది ఈకార్యక్రమంలో డిఎస్పీ లు రఘు చందర్ రాములు సిఐ శ్రీనివాస్ రాం నర్సింహారెడ్డి అరిఫ్ అలీ ఖాన్ వేణుగోపాల్ ఆర్ఐ రామక్రిష్ణ వేణు ఎస్ఐ లు సిబ్బంది పాల్గొన్నారు

పలే ప్రకృతి వనం వైకుంఠధామం డంపింగ్ యార్డ్ ల సందర్శన...

- జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్

కోరుట్ల డిసెంబర్ 21 (వుదయం ప్రతినిధి) పెగడపల్లి మండల కేంద్రం బతికేపల్లి పల్లె ప్రకృతి వనం వైకుంఠధామం కంపోస్ట్ డంపింగ్ యార్డును శనివారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పల్లె ప్రకృతి వనంలో పిచ్చి మొక్కలను తొలగించాలని రకరకాల పండ్ల పూల చెట్లను పెంచాలని సూచించారు వైకుంఠధామం పరిశీలించి ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని నీటి సదుపాయంలో ఇబ్బంది లేకుండా చూడాలని మూత్రశాల గదులు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు ప్రహరీ గోడ వరకు పూర్తి స్థాయిలో పిచ్చి మొక్కలు తొలగించి మంచి మంచి పూల మొక్కలను పెట్టాలని సూచించారు అలాగే డంపింగ్ యార్డ్ కంపోస్ట్ షెడ్ పరిశీలించి తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని డంపింగ్ యార్డ్ చుట్టూ పరిశీలున్తూ చెత్త వ్యర్థాలను పడేయకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం పెగడపల్లి మండలం ఐతుపెల్లి గ్రామంలో నర్సరీని అలాగే జామ తోటను పరిశీలించి పిచ్చి మొక్కలను తొలగించాలని ఆదేశించారు ఇంకా రకరకాల పండ్ల మొక్కలను పెంచాలని సూచించారు ఈకార్యక్రమంలో డిపిఓ రఘు వరుణ్ ఎమ్మార్వో ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

విద్యుత్ రెడ్డి గార్డెన్లో క్రిస్మస్ వేడుకలు....

- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

మేట్ పల్లి డిసెంబర్ 20 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ విధిత్ రెడ్డి గార్డెన్లో రాష్ట్ర ప్రభుత్వ నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకల్లో భాగంగా కోరుట్ల నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి క్రిస్మస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు దువ్వాడ కృష్ణారావు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ముఖ్య ప్రసంగితులు ఇంటర్నేషనల్ స్పీకర్ ప్రభుదాస్ లు పాల్గొన్నారు ఇందులో భాగంగా ముందుగా క్రిస్మస్ వేడుకల సందర్భంగా పాస్టర్లతో కలిసి జువ్వాడి నర్సింగరావు తో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు ముఖ్య అతిథులుగా విచ్చేసిన వీరిని పాస్టర్లు శాలువాలతో సత్కరించారు అనంతరం పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని మతాలకు అతీతంగా కలిసిమెలిసి ఉంటామని ఇదే విధంగా హిందూ పండుగలను క్రిస్టియన్లు ముస్లింలు శుభాకాంక్షలు తెలపడం ముస్లిం పండుగలకు హిందువులు క్రిస్టియన్స్ శుభాకాంక్షలు తెలపడం అదేవిధంగా క్రిస్మస్కు హిందువులు ముస్లింలు శుభాకాంక్షలు తెలపడం సంతోషకరమన్నారు అనంతరం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని పండుగలను నిర్వహిస్తుందని అలాగే మతాలు వేరైనా మనుషులంతా ఒక్కటేనన్నారు ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సామెల్ నాయక్ జనరల్ సెక్రెటరీ బుద్దుల సతీష్ ఏలియా నాగేశ్వరరావు గిద్వాన్ ఏలియా మెంగు వేతు గౌతం జట్టి లింగం ఆకుల లింగారెడ్డి పలువురు పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు

కాంట్రాక్టర్ కాసుల కక్కుర్తి.. నాణ్యతలేని మిషన్ భగీరథ ట్యాంకు నిర్మాణం:

–నాణ్యత లేని వాటికి నిధులెలా చెల్లిస్తారు?
–ప్రభుత్వ సొమ్మును అప్పనంగా కాంట్రాక్టర్ కు చెల్లించిన మిషన్ భగీరథ ఇంట్రా ఏఈ పైన చర్యలేవి?
–గత మూడు సంవత్సరాల నుండి అడుగుతున్న పట్టించుకోని ఏఈ.

తుంగతుర్తి/ శాలిగౌరారం, డిసెంబర్ 21, (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రజల దాహార్తిని తీర్చేందుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం "మిషన్ భగీరథ" పథకాన్ని తీసుకొచ్చింది. తద్వారా రాష్ట్రంలోని ప్రజల మంచినీటి సమస్యను నిర్మూలించాలనే సంకల్పంతో ప్రతి గ్రామానికి సరఫరా చేసేందుకు గ్రామాలలో "మిషన్ భగీరథ ట్యాంకులను" నిర్మించారు.గత ప్రభుత్వం మంచి ఆశయంతో ప్రవేశపెట్టిన పథకాన్ని కాంట్రాక్టర్లు, అధికారులు కుమ్మక్కై నాణ్యత ప్రమాణాలను పాటించకుండా అక్కడక్కడ కొన్ని నాణ్యతలేని ట్యాంకులను నిర్మించారని తెలుస్తుంది.అయితే తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని శాలిగౌరారం మండలం, తుడిమిడి గ్రామంలో 40వేల లీటర్ల సామర్థ్యంతో రక్షిత మంచినీటి ట్యాంకును నిర్మించారు. కాంట్రాక్టర్ కాసుల కక్కుర్తితో నాణ్యత లేకుండా నిర్మించడంతో ట్యాంక్ లోకి నీటిని పంపించిన మొదటి రోజే ట్యాంకు నుంచి నీళ్లు జాలువారి కారుతున్నాయి. అంతేకాదు ట్యాంకు పైకి ఎక్కే మెట్లు సైతం సరిగా లేకపోవడం వంటి అంశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అయినను నేటికి మరమ్మత్తులు చేయించకపోవడం సంబంధిత ఏఈ నిర్లక్ష్యమే కారణమని చెప్పవచ్చు.గతంలో శాలిగౌరారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ దృష్టికి గ్రామస్తులు తీసుకువెళ్లారు. దీనిపై ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మరమ్మత్తు పనులను పూర్తి చేసి ట్యాంక్ ని వాడుకలోకి తీసుకురావాలని గ్రామ ప్రజల సమక్షంలో అధికారికి సూచన చేశారు. దానికి అధికారి త్వరితగతిన
మరమ్మత్తు పనులు చేపిస్తానని ఎమ్మెల్యేకి హామీ ఇచ్చారు. అయినను ఆ అధికారి మాటలు మాటలకే పరిమితం అయ్యాయి తప్ప.. చేతల్లో ఎక్కడ కనిపించలేదు.ఈ విషయంపై ఎమ్మెల్యే చొరవ తీసుకుని తుడిముడి గ్రామ ప్రజల దాహార్తిని తీర్చాలని, నాణ్యత లేని పనులు చేసిన కాంట్రాక్టర్ పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

రావుల తండా లో అయ్యప్ప స్వాముల పటం పూజలు ..

రాయపర్తి డిసెంబర్ 21(వుదయం ప్రతినిధి):మండలం జెతురాం తండా గ్రామ పంచాయతీ పరిధిలో ని రావుల తండా లో స్థానిక అయ్యప్ప స్వాముల వినతి మేరకు స్వాముల పటం పూజ, అన్నప్రసాదం కోసం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటీ శ్రీనివాసరెడ్డి ఖర్చుల నిమిత్తం 15,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు గాదె రవీందర్ రెడ్డి, నేతవత్ శ్రీధర్, గురు స్వామి నేతవత్ మన్సూర్, నేతవత్ దశ్రు, మాజీ ఉప సర్పంచ్ జాటోత్ అనిల్, స్వాములు నేతవత్ యాదయ్య, జాటోత్ బద్రు,తదితరులు పాల్గొన్నారు.

జిఎస్పీ రిలే నిరాహార దీక్షలను విరమింప జేసిన తహసిల్దార్ లక్ష్మి రాజయ్య..

–పూర్తి హామీలతో దీక్షలు విరమణ..

వెంకటాపురం డిసెంబర్ 21 (వుదయం ప్రతినిది): గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో కొమరం భీమ్ కాలనీ ఆదివాసీలుసర్వే నెంబరు 27 లో 30సంవత్సరాలు గా సాగుచేస్తున్న భూమికోసం గత ఆరు రోజుల నుండి వెంకటాపురం మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలుచేపట్టటం జరిగింది. శనివారం వెంకటాపురం తాసిల్దారు ఆదివాసీల రిలే నిరాహార దీక్షలకు విచ్చేసికొమురం భీం కాలనీ ఆదివాసీలకు 2/1/2025నా పూర్తి సర్వే చేసి మీ భూమి మీకే అప్పగిస్తానని వెంకటాపురం తాసిల్దారు హామీ ఇవ్వడంతో దీక్షలు విరమించడం జరిగింది ఈ సందర్భంగా జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర మాట్లాడుతూ ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియాలో ప్రభుత్వ భూములపై సర్వహక్కులు ఆదివాసీలకే ఉంటాయని ఆయన అన్నారు. కొమరం భీం కాలనీ ఆదివాసీలు గత 30సంవత్సరాల నుండి సాగు చేస్తున్న భూమిని గిరిజనేతరులకి ఇవ్వాలని రాజకీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. నిరుపేదలైన ఆదివాసీలకు ఏజెన్సీలో సాగు చేసుకొనే హక్కులు లేవా అని అయన ప్రశ్నించారు .వెంకటాపురం మండల తాసిల్దారు హామీతో దీక్షలను విరమిస్తున్నమని లేని పక్షంలో మరల ఇదే సమస్యపై రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామని అన్నారు.ఆదివాసీల కోసం అమర్ నిరాహార దీక్ష కూడా సిద్ధమని ఆయన హెచ్చరించారు. వెంకటాపురం మండల టౌన్ లో 1/70 చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ భూములలో గిరిజనేతర్లు అక్రమ బవులంతస్తులు నిర్వహిస్తున్నారని అయన అన్నారు.అక్రమ భవనం నిర్మిస్తున్న గిరిజనేతరులపై క్రిమినల్ కేసులు, 145 సెక్షన్ నమోదు చేయాలని అని ఈ సందర్భంగా కోరారు. రిలే నిరాహార దీక్షలు విరమణ కుమద్దతుగా ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కోర్స నరసింహమూర్తి, ఏ ఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక శంకర్,జిఎస్పి ములుగు జిల్లా కమిటీ కోమ రంబీం కాలనీ ఆదివాసులు పాల్గొన్నారు.

డిసెంబర్ 21 అంతర్జాతీయ మొట్ట మొదటి ధ్యాన దినోత్సవం సందర్భంగా

–ఒత్తిడి నుండి విముక్తి కోసం ధ్యానం, (ధ్యానం మనోశాంతికి దివ్య ఔషధం)

మానవులు ఆధునిక హైటెక్ యుగములో ఉరుకుల పరుగుల జీవితంలో చిక్కుకొని ఆందోళనకు ఒత్తిడికి గురవుతున్నారు. ఇలాంటి స్థితిలో మనిషికి ప్రశాంతతను చేకూర్చే ఆయుధం ధ్యానం.
ధ్యానం బినైపుణ్యం ధ్యానం మనసును శాంత పరిచి మనలో దాగివున్న అనంతమైన శక్తిని యుక్తిని గుర్తించడంలో సహాయపడే నైపుణ్యం. ధ్యానం చేయడం వల్ల మనసు ఆరోగ్యంగా ఉంటుంది. చిన్న పిల్లలకు ఇష్టం లేకపోయినా తల్లి వారికి పళ్లు తోముకోవడం నేర్పుతుంది. అలాగే ధ్యానం చేయడం మొదట్లోకష్ట మనిపించిన తర్వాత ధ్యాన సాధన సులభమవుతుంది.
ధ్యానం బిసామర్థ్యం. ధ్యానం చేయడం వల్ల గతాన్ని మరిచిపోయి వర్ధమానంలో జీవించడానికి' జీవితంలో ముందుకు సాగడానికి కావలిసిన సామర్థ్యాన్ని చేకూరుస్తుంది. నాకు ధ్యానం చేయడానికి సమయం లేదు చేయాలని వుంది. వీలుకావడం లేదు. ధ్యానం నేను చేయలేను అని సాకులు చెబుతారు. ఇక్కడ "చెల్లని రూపాయికి గీత లెక్కువ. చాతగానోనికి మాటలెక్కువ" .అనే సామెత గుర్తుకొస్తుంది. నాకు శ్వాస తీసుకోవడానికి సమయం లేదని ఎవరు చెప్పరు. సంపూర్ణ ఆరోగ్యానికి యోగ' ధ్యానం 'ప్రాణాయామం ముఖ్యమైనవి. ఈ మూడు మానవున్ని అన్ని రకాల ఒత్తిడిల నుండి దూరంగా ఉంచుతాయి. ధ్యానం యుద్ధాల నివారణ. ధ్యానం ప్రపంచ దేశాల మధ్య సామరస్యం పెంచి యుద్ధాలు ప్రకృతి సంక్షోభాలనివారణలో బహుముఖ పాత్ర పోషిస్తుంది. ధ్యానం బిశాంతి ధ్యానం 'శాంతి 'కరుణ 'ఐక్యత పరోపకారం సహకారం 'సహనం పెంచి పోషించడంలో శక్తివంతమైన సాధనం. ధ్యానం ఒక మతం కాదు. ప్రతి మతం లో ధ్యానం మూలాలు ఉన్నాయి. ప్రతి మతం ప్రేమ 'కరుణ శాంతి' సేవలనుఅందిస్తాయి. కాని కాలక్రమేణా వాటిని మరిచిపోయి మత సంఘర్షణలకు హింస కు పాల్పడడం శోచనీయం.
జీవితం బిఆధ్యాత్మికత

మున్నూరు కాపు యూత్ కమిటీ అధ్యక్షునిగా పేర్శెట్టి శ్రీనివాస్ ఏకగ్రీవ ఎన్నిక..

(వుదయంప్రతినిది) కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం మున్నూరుకాపు యూత్ కార్యవర్గాన్ని శనివారం రోజు ఏర్పాటు చేయడం జరిగింది. అధ్యక్షునిగా లాడేగావ్ గ్రామానికి చెందిన పేరిశెట్టి శ్రీనివాస్,ను ఏకగ్రీవ ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా కేమ్రాజ్ కల్లాలి గ్రామానికి చెందిన పాకలి పవన్ ను, కోశాధికారిగా కొమ్ము సతీష్ , ప్రధాన కార్యదర్శి గా లక్షెట్టి శ్రీకాంత్, సోషల్ మీడియా కన్వీనర్ గా అంకెవార్ నవీన్ ను నియమించడం జరిగింది. వారితోపాటు ఇంకో 11 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. పేరిశెట్టి శ్రీనివాస్, మాట్లాడుతూ...సంఘం అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానన్నారు
కమిటీ సభ్యులందరూ కలిసి సమిష్టి కృషితో మున్నూరు కాపుల ఐక్యతను బలపరుస్తూ మున్నూరు కాపుల ఆశయ సాధనాల కోసం పనిచేస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు మండల అధ్యక్షుడు ఆస్పత్వార్ వినోద్ మరియు మున్నూరు కాపు సభ్యులు తదితరులు ఉన్నారు.

అంబేడ్కర్ భారతదేశ ఆధునిక దేవుడు.అంబేడ్కరే ఈ దేశానికి రక్ష..

–అమిత్ షాపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి.

–రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య.

డిసెంబర్ 21 భూపాలపల్లి వుదయం ప్రతినిధి: పార్లమెంట్ లో భారత రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ని అవహేళన చేస్తూ మాట్లాడిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ను మంత్రి పదవి తో పాటు బిజేపి పార్టీ నుండి తక్షణమే తొలగించాలని భారత దేశ ఆదునిక దేవుడు ఈ దేశానికి రక్ష అమిత్ షా పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య. డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున జయశంకర్ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం హెూంశాఖ మంత్రి పదవి లో ఉండి సిగ్గు లేకుండా ప్రపంచ మేధావి అయిన అంబేద్కర్ ను అవహేళన చేస్తూ మాట్లాడడం సిగ్గు చేటన్నారు. లిపదే పదే అంబేద్కర్ అని ఎన్ని సార్లు స్మరించుకుంటరు ఆ పేరు కు బదులు ఏదో ఒక హిందూ దేవుళ్ళ ను స్మరిస్తే మీకు 7 జన్మలకు స్వర్గం దక్కుతుందని హేళనగా మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో రూపొందించిన ప్రకారం వివిధ రాజకీయ పార్టీల నాయకులు కుల మతాలకు అతీతంగా అందరూ పదవులను చేపట్టారు. ఖబద్దార్ అమిత్ షా మాటలను వెనక్కి తీసుకో నీకు ఇష్టం లేకపోతే అంబేద్కర్ పేరు పిలువకు భారత దేశంలో బడుగు బలహీన వర్గాలకు ఆ మహానీయుని ఆలోచనలు ఆశయాలను సిద్ధాంతాలను కొనసాగిస్తున్నామని మా దేవుడు అంబేద్కర్ . కేంద్ర హెూంశాఖ మంత్రి పదవి నుంచి అమిత్ షా ను తొలగించే వరకు దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు దూడపాక నరేష్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కోశాధికారి శీలపాక నాగరాజ్, మాసు రమేష్,నేరేల్ల సమయ్య, పాముకుంట్ల చందర్ గుర్రపు తిరుపతి గడ్డం సదానర్సుదం అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కొల్లూరి అశోక్,దూడపాక శ్రీనివాస్,మాస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేట గీతాంజలి స్కూల్ లో జాతీయ గణిత దినోత్సవం

–ఆకట్టుకున్న విద్యార్థుల గణిత వర్కింగ్ మోడల్స్ ప్రదర్శన

డిసెంబర్ 21ద మ్మపేట వుదయం ప్రతినిధి: భద్రాద్రి కొత్త గూడెం జిల్లా దమ్మపేట లో యాజమాన్యం విద్యార్థుల తల్లి దండ్రులతో కలిసి ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యమంలో గణితశాస్త్రం మానవాళికి ఉపయోగపడుతున్న విధానం గురించి వివరించిన ప్రిన్సిపాల్ వెంకటరత్నం.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండల కేంద్రంలో మార్కెట్ యార్డు రోడ్డు లో గల గీతాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం డిసెంబర్ 22 న నిర్వహించే జాతీయ గణిత దినోత్సవం సంప్రదాయాన్ని కొనసాగించారు, ఈ సందర్భంగా స్కూల్లో ఎల్కేజీ చదివే పిల్లల నుండి 9వ తరగతి పిల్లల వరకు గణిత వర్కింగ్ మోడల్స్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమ ముఖ్య అతిథులు, విద్యార్థుల తల్లి దండ్రులు మాట్లాడుతూ మద్రాసు విశ్వవిద్యాలయంలో ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ డిసెంబర్ 22 వ తేదీని జాతీయ గణిత దినోత్సవం సంవత్సరంగా జరుపుకుకోవాలని ప్రకటించినప్పటి నుండి భారతదేశం యొక్క జాతీయ గణిత దినోత్సవం ప్రతి సంవత్సరం డిసెంబర్ 22 న దేశవ్యాప్తంగా పాఠశాలలు, కాలేజీలు మరియు విశ్వవిద్యాలయాలలో జరుపుకుంటున్నారని, 2017 వ సం. లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము, చిత్తూరు జిల్లా, కుప్పంలో రామానుజన్ మఠం పార్కును ప్రారంభించారు అని, ముఖ్యముగా 32 సం.లు మాత్రమే జీవించి ప్రపంచం గర్వించదగ్గ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ ఆయిలర్ నియమాలు, త్రికోణమితికి చెందిన సమస్యలను సాధించారు అని, మ్యాజిక్ స్క్వేర్స్, కంటిన్యూడ్ ఫ్రాక్షన్స్, ప్రధాన సంఖ్యలు, పార్టిషన్ ఆఫ్ నంబర్స్, ఎలిప్టిక్ ఇంటిగ్రల్స్ లాంటి విషయాలపై రామానుజన్ పరిశోధనలు చేశారు అని, 1913 వ సం.లో రామానుజన్ కనుగొన్న 120 పరిశోధన సిద్ధాంతాలను ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త డాక్టర్ వాకర్ కేంబ్రిడ్జి యూనివర్సిటీ పంపారు అని, పరిశోధన ఫలితాలను చూసి రామానుజన్ ను కేంబ్రిడ్జి యూనివర్సిటీకి ఆహ్వానించారు. 1914 వ సం.లో లండన్‌కు వెళ్లిన రామానుజన్ అక్కడ నిరంతరం గణితంపై పరిశోధనలు చేసి కొత్త సిద్ధాంతాలను కనిపెట్టారు అని. ఫెలో ఆఫ్ ద ట్రినిటీ కాలేజి గౌరవం పొందిన తొలి భారతీయుడిగా రామానుజన్ గుర్తింపు పొందారు అని, రామానుజన్ రాసిన మ్యాజిక్ స్క్వేర్, ఫ్యూర్ మాథ్స్‌కు చెందిన నెంబర్ థియరీ, మాక్ తీటా ఫంక్షన్స్ చాలా ప్రసిద్ధి పొందాయి అని, కొన్ని గణిత సిద్ధాంతాలను కనుగొన్నారు అని, 1729 నంబర్ మామూలు సంఖ్య కాదని రెండు సంఖ్యల ఘనాల మొత్తాన్ని రెండు వేర్వేరు విధాలుగా చెప్పగలిగే సంఖ్యల్లో ఇది అన్నిటికంటే చిన్నదని రామానుజన్ వివరించారు అని. గణిత శాస్త్రం అభివృద్ధి, మానవాళి పెరుగుదలలో దాని ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు, "0" కి ఉన్న విలువ ని, పై విలువ 22/7 గురించి వివరణ ఇచ్చారు, ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల గణిత వర్కింగ్ మోడల్స్ ప్రదర్శన ఆకట్టుకున్నది. పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. వెంకటరత్నం, కరస్పాండెంట్ ఎం. రామకృష్ణ, గణితశాస్త్రం ఉపాధ్యాయుడు శరత్, అశ్వారావుపేట వికేడివియస్ కాలేజీ లెక్చరర్ లు సాదు కృష్ణ, వెంకన్న బాబు, దమ్మపేట కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్ పానుగంటి లక్ష్మణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టి అశ్వారావుపేట నియోజకవర్గ యువజన నాయకులు చామర్తి గోపిశాస్త్రి, గౌడసంఘం పెద్దలు నాయుడు బాబురావు, విద్యార్థుల తల్లి దండ్రులు విద్యార్థులలో సృజనాత్మకను వెలికితీసే కార్యక్రమం అని మరియు గణితం పై మక్కువను పెంచే కార్యక్రమము నిర్వహించిన గీతాంజలి స్కూల్ యాజమాన్య, ఉపాధ్యాయ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన వారికి దమ్మపేట గ్రామ పెద్దలు దారా మల్లికార్జునరావు ప్రైజ్ మనీ అందించారు, వి కే డి వి ఎస్ అశ్వారావుపేట యాజమాన్యం వారు గణిత వర్కింగ్ మోడల్స్ చేసిన ప్రతి విద్యార్థికి బహుమతిని ప్రధానం చేశారు.

రామ స్వర్ణ పాదుకల పల్లకి పాదయాత్ర...

–ఈనెల 17న భాగ్యనగరంలో మొదలైన పాదయాత్ర 30వ తారీకు అయోధ్య...
–కోరుట్ల పట్టణంలో జరిగిన పాదయాత్రలో పాల్గొన్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల డిసెంబర్ 21 (వుదయం ప్రతినిధి): రామ స్వర్ణ పాదుకల పల్లకి పాదయాత్ర ఈనెల 17వ తేదీన భాగ్యనగరంలో ప్రారంభమైంది ఈనెల 30వ తారీకు వరకు అయోధ్య చేరుకుంటుంది ఇట్టి కార్యక్రమాన్ని లోక కళ్యాణార్థం చేపడుతున్నట్లు తెలిపారు ఇందులో భాగంగా శనివారం కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లో గల శ్రీఅష్టలక్ష్మి సహిత లక్ష్మీనారాయణ స్వామి దేవాలయానికి విచ్చేసిన సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఇట్టి పాదయాత్రలో పాల్గొని స్వామి వారి పాదుకలను మోస్తూ రామనామ జపం చేస్తూ పాదుకల పల్లకి యాత్ర ను ముందుకు కొనసాగించారు ఇట్టి పాదయాత్రకు విచ్చేసిన భక్తులకు జువ్వాడి నర్సింగరావు బిక్ష అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ రామరాజ్య స్థాపన కోసం చేపట్టిన రామ స్వర్ణపాదుకల పల్లకి యాత్రలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు రాముడు ఒక్కరికే దేవుడు కాదని భారత దేశంలోని ప్రతి ఒక్కరికి ఆయన దేవుడని ఆయనను స్మరిస్తూ రామరాజ్య స్థాపన కోసం చేస్తున్న ఈ పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగి ఇలాంటి ఆటంకాలు జరగకుండా ముందుకు సాగాలని ఆ శ్రీరాముని వేడుకున్నట్లు తెలిపారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం మెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల లింగారెడ్డి కర్ణాకర్ రావు నేరెళ్ల దేవేందర్ ముత్యాల గంగాధర్ కస్తూరి రమేష్ కట్కమ్ దివాకర్ నేతి శ్రీనివాస్ తునికి సాయి లింగారెడ్డి జంగ స్వామీ యూట్యూబ్ రాజు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఏనుగు రఘుమారెడ్డి నీ సన్మానించిన వెలిమినేడు గ్రామ శాఖ

చిట్యాల డిసెంబర్ 21(వుదయం ప్రతినిధి)బీ నకిరేకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఏనుగు రఘుమారెడ్డిని వెలిమినేడు గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుర్కంటి సత్తిరెడ్డి చిరుగోని శ్రీశైలం కొంపల్లి వెంకటరెడ్డి చీమల వీరేశం టేకుల అంజిరెడ్డి అంతటి సత్తయ్య పగిళ్ల యాదయ్య జనగాం సత్తయ్య తాటికొండ సత్యనారాయణ గోలి గణేష్ చింతకింది వెంకటేష్ మహేష్ పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

చిట్యాల డిసెంబర్ 21(వుదయం ప్రతినిధి)బీ చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం అలాగే ఫుడ్ ఫెస్టివల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి ఆధ్వర్యంలో నిర్వహించి మాట్లాడుతూ పౌష్టికాహారం పై విద్యార్థులకు అవగాహన కల్పించడం విద్యార్థుల అభ్యున్నతి లక్ష్యంగా ప్రతినెల మూడో శనివారము తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు అనంతరము విద్యార్థినీ విద్యార్థులు తయారు చేసుకుని తీసుకువచ్చిన ఆహార పదార్థాల వంటకాలు పండ్లను స్టాల్స్ ను ఏర్పాటు చేసి ప్రదర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వద్మజ,ఇందిర,కోణం శ్రీనివాస్, కవిత,సైదులు,ప్రసన్న,శైలజ, మంజుల, శంకరయ్య, సాధిక్, సౌమ్య విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సిటిజెన్ క్లబ్ లో క్రిస్మస్ వేడుకలు

వరంగల్, డిసెంబర్ 21,వుదయం ప్రతినిధి:నర్సంపేట పట్టణ కేంద్రంలో ఉన్న సిటిజెన్ క్లబ్ లో ప్రభుత్వం తరుపున క్రిస్మస్ ఫీస్ట్ 2024 మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై పండుగ శుభాకాంక్షలు తెలిపారు.కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి,ఆర్డీవో ఉమారాణి,మైనారిటీల సంక్షేమ అధికారి రమేష్,ఎమ్మార్వో రాజేష్,మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

జిల్లాలో మొదటి స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైన దాసరి జయశీల్ కుమార్

నల్గొండ డిసెంబర్ 21(వుదయం ప్రతినిధి): నల్గొండలో నిర్వహిస్తున్న సీఎం కప్ ఫోటీలలో భాగంగా పవర్ లిఫ్టింగ్ బాలుర జూనియర్స్ విభాగంలో జిల్లాకు చెందిన దాసరి జయశీల్ కుమార్ 105 కిలోల కేటగిరీలో జిల్లాలో మొదటి స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి నర్సిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నల్గొండలోని ఫోర్స్ ఫిట్నెస్ క్లబ్ లో నిర్వహిస్తున్న ఈ పోటీలలో చీఫ్ సెలెక్టర్లుగా ఆశ్రఫ్ అహ్మద్, గఫార్లు వ్యవహరించినట్లు ఆయన వెల్లడించారు.

కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న దూదిమెట్ల బాలరాజు యాదవ్

జనగామ, డిసెంబర్21(వుదయం ప్రతినిధి): కొమురవెల్లి మల్లికార్జున స్వామిని శనివారం తెలంగాణ రాష్ట్ర షీప్ అండ్ గోట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా. దూదిమెట్ల బాలరాజు యాదవ్ దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మల్లికార్జున స్వామి ఆలయం అద్భుతంగా అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని నాయకులు ఆత్మ విశ్వాసంతో పని చేయాలన్నారు.

ఉమ్మడి జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేయాలి: తుమ్మల వీరారెడ్డి

చిట్యాల డిసెంబర్ 21(వుదయం ప్రతినిధి)బీ నల్లగొండ జిల్లా సాగు, త్రాగు నీరు సమస్యలు పరిష్కరించాలంటే యస్ యల్ బి సి సొరంగ మార్గం, డిండి ఎత్తిపోతల, బ్రాహ్మణ వెల్లంల (ఉదయసముద్రం) వంటి నీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు.ఆయన చిట్యాల లో శనివారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత ఉమ్మడి జిల్లా లో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాల్సిన బాధ్యత ఎక్కువగా ఉందని చెప్పారు.ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయటంలో గత ప్రభుత్వాలు చేసిన నిర్లక్ష్యంను,రేవంత రెడ్డి సర్కారు చేయకుండా తగిన బడ్జెట్ కెటాయించి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.డిండి ప్రాజెక్టుకు డి పి ఆర్ విషయం లో మరియు ఇతర సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో ప్రభుత్వం స్పష్టతను తెలియజేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మండల నాయకులు పామును గుళ్ళ అచ్చాలు, మండల నాయకులు కత్తుల లింగస్వామి,అరూరి శ్రీను, సుధాకర్ రెడ్డి, యాదయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా రాజీనామా చేయాలంటు ప్రజా సంఘాల డిమాండ్

చిట్యాల డిసెంబర్ 21(వుదయం ప్రతినిధి)బీ చిట్యాల మండల కేంద్రంలో ఐక్య కార్యచరణ ప్రజాసంఘాల వేదిక ఆధ్వర్యంలో శనివారం మహనీయుల విగ్రహాల వద్ద నల్ల జెండాలు పోస్టర్లతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర కార్యదర్శి గ్యార శేఖర్ మాట్లాడుతూ కేంద్రమంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు వెంటనే వెనక్కు తీసుకొని దేశ ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమిత్ షా తన పదవికి స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని, కేంద్ర ప్రభుత్వం నిజంగా రాజ్యాంగంపై చిత్తశుద్ధి ఉంటే ఆయనను వెంటనే పార్లమెంటు సభ్యత్వాన్ని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలన్నారు. ఇంతేకాదు ఆయనపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చటపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్, సిపిఎం నాయకులు జిట్ట నగేష్, పానుగుల అచ్చాలు,పోకల అశోక్, బిఆర్ఎస్ నాయకులు పొన్నం లక్ష్మయ్య, ఉప్పలపల్లి నగేష్, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు గాదే ఎల్లేష్, పంతంగి వెంకన్న, పల్లపు వెంకన్న, మైనార్టీ నాయకులు ఎండి గౌస్, ఇలియాజ్, ముబీన్ తదితర్లు పాల్గొన్నారు.

జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో ప్రతిభ చాటిన అల్ఫోర్స్ విద్యార్థి.

కరీంనగర్ టౌన్ డిసెంబర్ 21(వుదయం) హ్యాండ్ బాల్ ఆటకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందినదని మరియు ఒలింపిక్స్ లో ప్రత్యేకత కలిగినటువంటి క్రీడా అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి.నరేందర్ రెడ్డి అల్ఫోర్స్ ఐఐటి అకాడమీ ప్రాంగణంలో విద్యార్థి జాతీయస్థాయి పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించినందుకు మరియు ప్రతిభ చాటినందుకు ఏర్పాటు చేసినటువంటి అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడ పట్ల ఆసక్తి కనబరిచే విధంగా నిపుణులైన వ్యాయామ అధ్యాపకులచే శిక్షణ ఇప్పిస్తూ వారికి ఇష్టమైన రంగంలో నైపుణ్యం సాధించే విధంగా ప్రోత్సాహం అందించడమే కాకుండా వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటటువంటి పోటీలకు సైతం ఎంపిక చేసి అన్ని వనరులను కల్పిస్తున్నామని చెప్పారు.ఈ క్రమంలో అకాడమీకి చెందినటువంటి పీ.పార్థ రెడ్డి పంజాబ్ లోని లుధియానాలో నిర్వహించి నటువంటి జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను ప్రశంసించారు.అసమాన ప్రతిభను కనబరిచిన విద్యార్థికి పుష్పగుచాన్ని అందజేసి శుభాభినందనలు తెలియజేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించి క్రీడా స్ఫూర్తిగా కొనసాగించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో అకాడమీ ప్రిన్సిపాల్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

నియో గీతాంజలి స్కూల్ స్పోర్ట్స్ మీట్ లో పాల్గొన్న కాసాని వీరేష్ ...

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 21,(వుదయం ప్రతినిధి),బాచుపల్లి లోని కాసాని కౌసల్య ఫామ్‌హౌస్ లో నియో గీతాంజలి స్కూల్ స్పోర్ట్స్ మీట్ వేడుకలు స్కూల్ యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాసాని వీరేష్ ముదిరాజ్ పాల్గొన్నారు. స్కూల్ యాజమాన్యం ఘన స్వాగతం పలికి వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం కాసాని వీరేష్ ముదిరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు స్పోర్ట్స్ లో రానించాలని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. వివిధపోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రామ్ ప్రసాద్, స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఈ ప్రిన్సిపల్ మాకు వద్దు అంటున్నారు గురుకుల పాఠశాల విద్యార్థులు

జహీరాబాద్, డిసెంబర్ 21(ఎ.ఎం.ఎస్): ఈ ప్రిన్సిపల్ మాకు వద్దంటూ శనివారం గురుకుల పాఠశాల విద్యార్థులు గేటు ముందు బైటాయించారు. ప్రిన్సిపల్ కారు తుడిపించడం, వెట్టి చాకిరి చేయించడం, గ్రౌండ్లో ప్రతి ఒక్క పని కూడా పిల్లలతోనే చేయించడం చేస్తుందని, ఇలాంటివి ఎన్నో పనులు ప్రిన్సిపల్ పిల్లలతోనే చేపిస్తున్నారు అని గురుకుల పాఠశాల విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. మేము పనిచేయడానికి వచ్చామా చదువుకోడానికి వచ్చామా అని పిల్లలు వాపోతున్నారు.

ముఖ్యమంత్రి, మంత్రి,ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

చిట్యాల డిసెంబర్ 21(వుదయం ప్రతినిధి)బీ నకిరేకల్ నియోజకవర్గంలో 16 వందల ఎకరాలకు నీరు అందివ్వడానికి ప్రభుత్వం ఆమోదం తెలపడం అలాగే ధర్మారెడ్డి పిల్లాయిపల్లి కాలువల ద్వారా గ్రామాలలో చెరువులు నింపడానికి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,నీటిపారుదల శాఖ మంత్రివర్యులు నల్లమంద ఉత్తమ్ కుమార్ రెడ్డి,రాష్ట్ర రోడ్డు భవనాల సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకటరెడ్డి,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం చిత్రపటాలకు చిట్యాల మండలం తాళ్లవెళ్ళంల గ్రామంలో మాజీ సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ వడ్డేపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది అనంతరం మాట్లాడుతూ గ్రామంలో చెరువు లో ఉన్న బోరు ద్వారా ప్రజలకు నీరు అందించడం జరుగుతుంది పక్కనే ఉన్న మూసి తో నీరు కలుషితం అవడం ప్రజలు వివిధ రకాల వ్యాధులతో బాధపడడం జరుగుతుందని దీనికి శాశ్వత పరిష్కారం కొరకు పక్కనే ఉన్న ఉదయ సముద్రం ద్వారా గ్రామానికి నీటిని అందించాలని జిల్లా మంత్రి స్థానిక శాసనసభ్యులకు మెమొరాండం ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చికిలం మెట్ల సైదులు అద్దెల లింగారెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్టమస్

దమ్మపేట డిసెంబర్21(వుదయం ప్రతినిధి): క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సెయింట్ జాన్ పాల్ ప్రావిన్స్ %శ్రీశ్రీ% హెరాల్డ్స్ ఆఫ్ గుడ్ న్యూస్ ఫాదర్. క్రీస్తు రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మరి కొంతమంది ఫాదర్ లు కూడా అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు పలు నృత్య మరియు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఏసుక్రీస్తు జననం గురించి విద్యార్థులు వేసిన నాటిక అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ సాజు సెబాస్టియన్ మాట్లాడుతూ సాంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులను అభినందిస్తూ ,తల్లిదండ్రులు మరియు విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు మరియు పాఠశాల బోధన మరియు బోధ నేతర సిబ్బందికి క్రిస్మస్ కానుకలు అందించారు.

సమాచారం ఇవ్వరు...వివరాలు సరిగా ఇవ్వరు...

- తహశీల్దారు పేరును మార్చిన మైనార్టీ శాఖ
- మిగతా అతిథుల పేర్లు సైతం మమ...

వరంగల్, డిసెంబర్ 21,వుదయం ప్రతినిధి:కొన్ని శాఖల అధికారులు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే సమావేశాలు,వేడుకలు, కార్యక్రమాల గురించి స్థానిక విలేకరులకు సమాచారం ఇవ్వడం మరిచిపోయారు.అందుకు బదులుగా వారే కార్యక్రమానికి సంబంధించిన వివరాలను అందుకు తగిన ఫోటోలను సామాజిక మాధ్యమాల్లో పంపుతూ చేతులు దులుపుకుంటున్నారు.అలానే చేసిన ఓ సంఘటనలో ఏకంగా మండల తహశీల్దారు పేరును సైతం అధికారులు మరిచి పోవడం అంతే కాకుండా మిగతా అతిథుల పేర్లను సైతం సరిగా తెలపకపోవడం చూస్తే వారు నిర్వహించే కార్యక్రమాల పై ఏపాటి అవగాహన ఉందో అర్థం అవుతుంది.జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రమేష్ పేరిట సమాచార శాఖ అధికారులు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో అధికారులు మండల తహసీల్దార్ పేరునే తప్పుగా ప్రచురించి విడుదల చేశారు.ప్రభుత్వ కార్యక్రమానికి విలేకరుల ను ఆహ్వానించక పోయిన పరవాలేదు కానీ ఇచ్చే సమాచారం అయిన సరిగా ఇవ్వడం లేదు అంటే అధికారులు తమ తో పనిచేసే అధికారుల పట్ల ఏవిధంగా ఉంటున్నారో అర్థం చేసుకోవచ్చు.

జిల్లా మైనార్టీల సంక్షేమ శాఖ, వరంగల్
పత్రికా ప్రకటన

ఏడుపాయల హుండీ ఆదాయం రూ. 41.96 లక్షలు

పావన్నపేట డిసెంబర్21(వుదయం ప్రతినిధి): పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల శ్రీ వనదుర్గామాత అమ్మవారి 59 రోజుల హుండీని శనివారం ఏడుపాయల్లోని గోకుల్ షెడ్ లో లెక్కించారు. ఆలయ హుండీ ఆదాయం వెండి , బంగారు ఆభరణాలు మినహా రూ. 41,96,612 ఆదాయం వచ్చిందని ఈఓ చంద్రశేఖర్ వెల్లడించారు. లెక్కింపులో దేవాదాయశాఖ హుండీ ఇన్చార్జి సుధాకర్ రెడ్డి, ఆలయ సిబ్బంది, రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు, పోలీసు సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

గణిత శాస్త్ర దిగ్గజం శ్రీనివాస రామానుజన్

శ్రీనివాస రామానుజన్ 1887 డిసెంబర్ 22వ తేది నాడు తమిళనాడు రాష్ట్రం లోని ఈరోడ్ పట్టణములో జన్మించాడు. ఆయన తండ్రి శ్రీనివాస అయ్యంగార్ తల్లి కోమలత అమ్మాళ్, విద్యార్థి దశ నుంచే గణితశాస్త్రం పట్ల అమితాసక్తి కలిగిన రామానుజన్ ఎన్నో గణిత సిద్ధాంతాలను ఆవిష్కరించారు. అప్పట్లో ఇక పరిష్కారం కావు అనుకున్న ఎన్నో సమస్యలకు కూడా ఇతను పరిష్కారం కనుగొన్నాడు. రామానుజన్ కనుగొన్న సూత్రాలు అపూర్వమైనవి. అప్పటి దాకా ఎవరూ పరిచయం చేయనివి. అందుకే 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో భారతదేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త మన రామానుజన్ ప్రపంచాన్ని అబ్బురపరచారు. రామానుజన్ సమకాలీనులైన సుప్రసిద్ధులైన ఆయిలర్, గౌస్, జాకోబి మొదలైన సహజసిద్ధమైన మేధావులతో పోల్చదగిన వాడు. రామానుజన్ లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన హార్డీ, అసలు తను గణిత శాస్త్రానికి చేసిన అత్యుత్తమ సేవ రామానుజాన్ని కనుగొనడమే అని వ్యాఖ్యానించడం విశేషం. రామానుజన్ శుద్ధ గణితం, గణిత విశ్లేషణ, సంఖ్యాశాస్త్రం , ఇంఫినైట్ సిరీస్, కంటిన్యుడ్ భిన్నాలు వంటి విభాగాలలో ఇంగ్లండ్ లో కేంబ్రిడ్జ్ ప్రొఫెసర్ జి.హెచ్. హార్డీ తో కలిసి కఠోరమైన శ్రమ చేసి 32 పరిశోధన పత్రాలను సమర్పించాడు. అలాగే స్వతంత్రంగా దాదాపు 3,900 సమస్యలను సాధించగలిగారు. శుద్ధ గణితం, నంబర్ థియరీ, స్ట్రింగ్ థియరీ, క్యాన్సర్ పరిశోధనల వంటి ఆధునిక విషయాలలో ఇతని పరిశోధనలు ప్రస్తుతం ఉపయోగ పడుతూ ఉన్నాయి. రామానుజన్ చివరిదశలో మ్యాక్-తీటా ఫంక్షన్స్ పై చేసిన పరిశోధనలు చాలా ప్రసిద్ధమైనవి. ఆయన ప్రతిపాదించిన కొన్ని అంశాలు కొన్ని ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉండటం విశేషం. తీవ్రమైన అనారోగ్యంతో ఉన్నపుడు కూడా హార్డీకి 1729 సంఖ్య యొక్క ప్రత్యేకతను తెలియజెప్పి ఆయన్ను ఆశ్చర్యచకితుణ్ణి చేశాడు. ఈ సంఘటన గురించి హార్డీ ఇలా చెప్పాడు నేనోసారి రామానుజన్‌ను చూసేందుకు ట్యాక్సీలో వెళ్ళాను.

దాని నంబరు 1729. ఈ నంబరు చూట్టానికి డల్‌గా కనిపిస్తోంది ఇది దుశ్శకునమేమీ కాదుగదా అని అన్నాను. అతడు "కాదు, ఇది చాలా ఆసక్తికరమైన సంఖ్యబీ రెండు సంఖ్యల ఘనాల మొత్తాన్ని రెండు వేరువేరు విధాలుగా చెప్పగలిగే సంఖ్యల్లో ఇది అన్నిటికంటే చిన్నది" అని అన్నాడు. వీటిని ట్యాక్సీక్యాబ్ సంఖ్యలు అంటారు. గణితంపై ఆయనకున్న అవాజ్యమైన అనురాగానికి, అంకిత భావానికి ఇది నిదర్శనం. 1729 సంఖ్యను రామానుజన్ సంఖ్యగా పిలుస్తారు. 1729 అనేది 10 యొక్క క్యూబ్ 1000 మరియు 9 యొక్క క్యూబ్ 729. రెండు ఘనాల మొత్తం, అలాగే 12 మరియు 1 యొక్క ఘనాల మొత్తం కూడా. కేవలం 30 ఏళ్ళ వయస్సులోనే గణితంలో అనేక చిక్కు సమస్యలను పరిష్కరించి, ఎన్నో కొత్త సిద్ధాంతాలను ఆవిష్కరించారు. ఇతని ప్రతిభను గుర్తించిన ఇంగ్లండ్ ప్రభుత్వం, 'ఫెలో ఆఫ్ ది రాయల్ సొసైటీ', (ఈ గౌరవాన్ని పొందిన రెండవ భారతీయుడు) మరియు 'ఫెలో ఆఫ్ ది ట్రినిటీ' అనే గౌరవాలతో సత్కరించింది. ఈ గౌరవాన్ని పొందిన మొదటి భారతీయుడు శ్రీనివాస రామానుజన్. కాగా, రామానుజన్ అనారోగ్య సమస్యలతో 1919 మార్చిలో భారత్ కు తిరిగి వచ్చారు. తన 32 ఏళ్ల వయసులోనే 1926 ఏప్రిల్ 26న క్షయ వాధితో తుదిశ్వాస విడిచారు.

రామానుజన్ పుట్టినరోజు జాతీయ గణిత దినోత్సవం. భారత ప్రభుత్వం 1962వ సంవత్సరంలో ఆయన 75వ జన్మదినం నాడు, గణిత శాస్త్రంలో ఆయన చేసిన విశేష కృషిని కొనియాడుతూ స్మారక తపాలా బిళ్ళను విడుదల చేసింది. 2012లో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ రామానుజన్ పుట్టినరోజు 22 డిసెంబర్ ను జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించారు. 125వ జయంతి సందర్భంగా 2012ను భారత ప్రభుత్వం జాతీయ గణిత శాస్త్ర సంవత్సరంగా ప్రకటించింది.

మడక మధు
ప్రభుత్వ ఉపాధ్యాయులు,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
(బాలికలు)మహాదేవపూర్
జయశంకర్ భూపాలపల్లి

ధర్మపురిలో మురుగునీటి శుద్ధి కర్మాగారం నిర్మాణానికి అనుమతిఇవ్వాలి

టూరిజం కారీడర్ ను ఏర్పాటు చేయాలి

సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం

ప్రభుత్వ విప్ అడ్లూరి.లక్ష్మణ్

ధర్మపురి డిసెంబర్ 21(వుదయం విలేకరి):ధర్మపురిలో మురుగునీటి శుద్ధికర్మాగారం నిర్మాణానికి అనుమతిఇవ్వాలని, టూరిజం కారీడర్ ను ఏర్పాటు చేయాలని,సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ప్రభుత్వ విప్ అడ్లూరి.లక్ష్మణ్ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూఅసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నిమర్యాద పూర్వకంగా కలవడం జరిగిందన్నారు.ధర్మపురి పట్టణం లో మురుగు నీటి శుద్ధి కర్మాగారం అందుబాటులో లేకపోవడంతో సైడ్‌డ్రెయిన్‌ల నుండి డ్రైనేజీ నీరు నేరుగా పవిత్ర గోదావరి నదిలోకి చేరి పుష్కరఘాట్‌ల వద్ద నీరు కలుషితమై దుర్వాసన రావడం జరుగుతుందని,దీని కారణంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయాన్ని సందర్శించే యాత్రికులకు చాలా అసౌకర్యం కలుగుతుంది. నిర్మాణానికి 17 కోట్ల రూపాయల మంజూరుకు వరిపా లన అనుమతులు ఇవ్వాలని,అదే విధంగావేములవాడ, కొండగట్టు,ధర్మపురి,కోటిలింగాల పుణ్య క్షేత్రాల ను కలుపుతూ టూరిజం కారిడార్ ను ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇట్టి విషయాలపై సానుకూ లంగా స్పందించారని తెలిపారు.

శ్రీలక్ష్మి నృసింహుని సేవలో జిల్లా విద్యాధికారి కెలోత్. రామునాయక్

ధర్మపురి డిసెంబర్ 21(వుదయం విలేకరి):ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమునకు జగిత్యాల జిల్లా విద్యాధికారి కెలోత్ రాము నాయక్ సతీసమేతంగా రాగావీరికి దేవస్థానం పక్షాన సాదరంగా స్వాగతం పలికారు. ప్రధాన అనుబంధ ఆలయాల్లో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ శేష వస్త్రం ప్రసాదం ఇచ్చి సన్మానించగా,అర్చకులు ఆశీర్వదిం చారు.ఈ కార్యక్రమంలో సంఘనబట్ల దినేష్,మ్యాన. పవన్,భోగ.శివప్ర సాద్,గట్ల.శ్రీనివాస్,శ్రీధర్, జాజాల.రవీందర్,దేవస్థానం ముఖ్య అర్చకులు రమణయ్య, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి కోమటిరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన స్వర్ణగిరి ఆలయ చైర్మన్లు

- వైకుంఠ ఏకాదశి కార్యక్రమానికి మంత్రికి ఆహ్వానం పలికిన మానేపల్లి గోపికృష్ణ మురళీకృష్ణ
- మెయిన్ రోడ్ నుండి ఆలయం వరకు రోడ్లు వేయాలని విజ్ఞప్తి

యాదాద్రి భువనగిరి / డిసెంబర్ వుదయం ప్రతినిధి : యాదాద్రి తిరుమల దేవస్థానం స్వర్ణగిరి ఆలయ చైర్మన్లు మానేపల్లి గోపికృష్ణ, మురళీకృష్ణ లు హైదరాబాదులోని రోడ్లు భవనాల శాఖ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి జనవరి 10 2025 వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని మంత్రిని ఆహ్వానం పలకడం జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు మంత్రి దంపతులను ఆశీర్వదించి, వైకుంఠ ఏకాదశికి రావాలని స్వామివారి శాలువాలతో సత్కరించి , ప్రసాదాన్ని అందజేసి కోరారు. అలాగే హైదరాబాద్ వరంగల్ మెయిన్ రోడ్ నుండి ఆలయానికి వచ్చే రోడ్డు ప్రమాదకరంగా ఉందని , వర్షాలు కురిసినప్పుడు రోడ్లు పూర్తిగా బుడదమయం కావడంతో బైకులపై వచ్చే భక్తులు ప్రమాదవశాత్తు జారిపడి గాయాల పాలవుతున్నారని , భక్తుల సౌకర్యార్థం రోడ్డును పునరుద్ధరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి రోడ్లు వేయడానికి హామీ ఇచ్చారు.

ఉద్యోగులకు అండగా టీఎన్జీవోల సంఘం

జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21(వుదయం):టీఎన్జీవోల సంఘం ఎప్పుడు ఉద్యోగుల శ్రేయస్సు కోసం పనిచేస్తున్నదని, వారి సమస్యల పరిష్కారం మరియు వారి ప్రయోజనాల మంజూరు కోసం పాటుపడుతుందని టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి అన్నారు. టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ మరియు ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుసేని గారి ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా సర్వే మరియు ల్యాండ్ రికార్డ్స్ శాఖలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి ఆ శాఖలోని ఉద్యోగులందరి సభ్యత్వ నమోదు చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో టిఎన్జీఓ జిల్లా కోశాధికారి సాహెద్బాబు, సహధ్యక్షులు మహమూద్, ఉపాధ్యక్షులు రవీందర్, జితేందర్ రెడ్డి, కుమార స్వామి, రాజేందర్, రాజేశం, హరిప్రసాద్, నవీన్, దుర్గా ప్రసాద్, మధుకర్, మమత, తంకీన్, మురళి, రాంబాబు, నాగరాజు, మనోజ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

పాఠశాల గ్రంథాలయాన్నిప్రారంభించిన డీఈఓ రాము నాయక్

ధర్మపురి డిసెంబర్ 21(వుదయం విలేకరి):పట్టణంలో శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డీఈఓ కె. రాము నాయక్ గ్రంథాలయాన్ని ప్రారంభించారు. పాఠశాల ఉపాధ్యాయులు డా. గొల్లపల్లి గణేశ్ విజ్ఞప్తి మేరకు హైదరాబాద్ కు చెందిన వసంత టూల్స్ అండ్ క్రాఫ్ట్స్ రేణుక దయానంద రెడ్డి 30 వేల రూపాయల విలువ గల పుస్తకాలు,ఒక బీరువాను అందించారు.ఈ సందర్భంగా విద్యాధికారి దాతలను అభినంది స్తూ, విద్యార్థులు ఈ పుస్తకాల ద్వారా మంచి జ్ఞానాన్ని పొందా లని సూచించారు.ఈ కార్యక్రమం లో ఎంఈఓ ఎస్.సీతలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల మహేందర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొలిచాల శ్రీనివాస్,పాఠశాల ఉపాధ్యాయు లు కాసర్ల నరసింహ మూర్తి, జ్యోతి,వంశి, రమేష్, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి.

సత్తుపల్లి/ కల్లూరు డిసెంబర్21(వుదయం ప్రతినిధి):పట్టణం ఎంపీడీఓ ఆఫీస్ కల్లూరు పట్టణంలో ఇందిరమ్మ మోడరన్ హౌస్ భవన నిర్మాణ భూమి పూజా శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు శ్రీ రామ సహాయం రఘు రాంరెడ్డి సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాస్ర చంద్ర శేఖర్ రెడ్డి నాయకులు ఎండీ గఫార్ రాష్ట్ర జిల్లా కాంగ్రెస్ నాయకులు సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోపురాన్ని బహూకరించిన శ్రీకాంత్ రెడ్డి

మెదక్, (2024 డిసెంబర్ 21 వుదయం ప్రతినిధి : రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామంలో మాల సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ గుడి నిర్మించారు. గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి గుడి కలశం గోపురాన్ని అందజేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సనాతన ధర్మం వైపు అందరూ నడవాలని హిందూ ధర్మాన్ని కాపాడుకోవాలని భక్తి మార్గాన్ని అనుసరించడం చాలా గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఆరోగ్యాన్ని మించిన సంపద లేదు

జి ఎం ఎం శ్రీనివాస్

బెల్లంపల్లి, డిసెంబరు21 (వుదయం ప్రతినిధి) సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొను గోలేటి లోని డిస్పెంసరిలో శనివారం నిర్వహించిన వెల్ బేబీ షో అలరించింది. చిన్నారుల ఆట, పాట ను ఆసక్తిగా తిలకించారు. వైద్యులు చిన్నారుల ఆరోగ్య పరిస్థితి ని తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. వారి వ్యాక్షినేషన్ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జి ఎం ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ...ఆరోగ్యాన్ని మించిన సంపద లేదన్నారు. చిన్నారులకు మంచి పోషకాహారాన్ని అందించి క్రమం తప్పకుండ వ్యాక్షిన్లు వేయించాలని అన్నారు. పిల్లలను సెల్ ఫోన్ వాడకానికి దూరంగా ఉంచాలని సూచించారు. వెల్ బేబీ షో లో ప్రతిభ చూపిన చిన్నారులకు ఈ నెల 23 న సాయంత్రం గోలేటి శ్రీ భీమన్న మైదానం లో నిర్వహించనున్న సింగరేణి డే వేడుకల్లో బహుమతులు ప్రధానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి నాయకుడు ఎస్ తిరుపతి, సేవాసమితి అధ్యక్షురాలు ఉమారాణి, డివై సీఎంఓ మధుకుమార్ , డివైఎంఎస్ మురళీమోహన్ , పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ పర్సనల్ అధికారి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

తాళం తీసేదెప్పుడు... ఉద్యోగుల పరిష్కారం అయ్యేదెప్పుడు

మెదక్, (2024 డిసెంబర్ 21 వుదయం ప్రతినిధి : రామాయంపేట మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రం తాత్కాలికంగా మూతబడింది. గత 12 రోజుల నుండి ఎంఆర్సి సిబ్బంది అయినటువంటి ఎంఐఎస్ కోఆర్డినేటర్, కంప్యూటర్ ఆపరేటర్, మెసెంజర్ లు మెదక్ జిల్లా కేంద్రంలో సమ్మె చేస్తున్న సందర్భంగా డిసెంబర్ 10వ తేదీ నుండి ఎమ్మార్సీ కార్యాలయం మూతపడింది. సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేసి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వారు కోరుతున్నారు.

ఆర్కాస్ ఎస్ఎస్కే క్రికెట్ క్లబ్ సేవలు అభినందనీయం

సరస్వతి విద్యానిలయం కరస్పాండెంట్ యానాల వెంకటరెడ్డి

సూర్యాపేట డిసెంబర్ 21(వుదయం ప్రతినిధి): జిల్లా కేంద్రంలో సరస్వతి విద్యా నిలయంలో ఏర్పాటుచేసిన ఆర్కాస్ ఎస్ఎస్ కె క్రికెట్ క్లబ్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సరస్వతి విద్యా నిలయం కరస్పాండెంట్ యానాల వెంకట్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ యువత పెడమార్గంలో వెళ్లకుండా, యాంటీ సోషల్ మెంట్ గా తయారు కాకుండా,చెడు వ్యసనాలకు డ్రగ్స్ మాధక ద్రవ్యాలకు బానిసలు కాకుండా వారి ధ్యాస ఆటలువైపు మళ్లిస్తూ సన్మార్గం వైపు నడిపించాలని వారు అన్నారు.సరస్వతీ విద్యా నిలయం పునస్ ప్రారంభిస్తున్నామని తెలియజేస్తూ పేద విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతో విద్యని అందిస్తామని అన్నారు.ఆర్కాస్ ఎస్ఎస్ కె క్రికెట్ క్లబ్ సేవలు అభినందనీయం అని ఈ క్లబ్ ద్వారా పేద విద్యార్థులకు కులమత బేధాల తారతమ్యం లేకుండా క్రికెట్,స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్ నేర్పిస్తున్నామని, ఈ అవకాశాన్ని ప్రతి నిరుపేద విద్యార్థి ఉపయోగించుకోవాలని తెలిపారు. క్లబ్ సభ్యులు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములై పచ్చదనాన్ని ముందు భవిష్యత్ తరాలకు అందిస్తామని వారు ప్రతిజ్ఞ చేయటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమం లో ఓల్డ్ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షులు డా. దండ మురళిదర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ షఫీ ఉల్లా, ఆర్కాస్ ఎస్ ఎస్ కె ప్రెసిడెంట్ కొల్లు బాల కృష్ణ, ఆర్కాస్ ఎస్ ఎస్ కె వైస్ ప్రెసిడెంట్ కొణతం రాజేష్, ఆర్కాస్ ఎస్ ఎన్ కె జర్నల్ సెక్రెటరీ తాడోజు వెంకటరమణ, వెంకటేష్,శ్యాంప్రసాద్,సాయి,అలీ, శ్రీకాంత్,మల్లి,ప్రవీణ్, శీను, రాజు, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల రక్షణకు సింగరేణి పటిష్ట చర్యలు

రక్షణ తనికి బృందం కన్వినర్ ఎన్ దామోదర్ రావు

బెల్లంపల్లి, డిసెంబరు21 (వుదయం ప్రతినిధి) అన్ని విభాగాల్లో ఉద్యోగుల రక్షణకు సింగరేణి పటిష్ట చర్యలు చేపడుతుందనిరక్షణ తనికి బృందం కన్వినర్ ఎన్ దామోదర్ రావు (జీఎం (ఈ ఎం) అన్నారు. శనివారం గోలేటి ఏరియా వర్క్ షాప్ ఆవరణలో 55 వ రక్షణ పక్షోత్సవాల్లో భాగంగా బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్ తో కలిసి రక్షణ బృందం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ దావోదర్ రావు(జీఎం (ఈ ఎం) మాట్లాడుతూ. గతంలో మైనింగ్, డిపార్ట్ మెంట్ల లో జరిగిన ప్రమాదాలు ఎలా జరిగాయో వాటిని ఎలా అదిగమించాలో చెప్పారు. ఇంటినుంచే రక్షణాత్మకంగా పరికరాలు ధరించి విధులకు హాజరుకావాలని సూచించారు. ప్రథమ చికిత్స చేసే విధానాన్ని పరిశీలించారు. సీపీఆర్ చేసే విధానాన్ని చూసి ఉద్యోగులను అభినందించారు. మారుమూల ప్రాంతం లో ఉన్నప్పటికీ 11 ఏరియా ల తో పోల్చితే రక్షణ ఏర్పాట్లు, ఉద్యోగుల్లో రక్షణ పట్ల అవగాహన ఎక్కువగా ఉందన్నారు. ట్రేడ్ టెస్ట్ విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. కళాకారులు పాటలు, నాటిక ద్వారా రక్షణ ప్రాముఖ్యతను వివరించారు. ఉద్యోగ కళాకారుల ప్రదర్శన ను తనిఖీ బృంద సబ్యులు ప్రశంసించి బహుమతి ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకుడు ఎస్ తిరుపతి, ఎస్ ఓ టూ జీఎం కె రాజమల్లు, ఇంజినీర్ భీం రావ్ జాడే, డిజిఎం (వర్క్ షాప్) కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దడంలో "బాలాజీ" ప్రత్యేకం

- ఘనంగా పట్టభద్రుల దినోత్సవం
- హాజరైన సూపరింటెండెంట్ కిషన్

వరంగల్, డిసెంబర్ 21,వుదయం ప్రతినిధి:పట్టణ శివారు లక్నేపల్లి గ్రామాల్లో ఉన్న బాలాజీ విద్యాసంస్థల్లో పట్టభద్రుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ కిషన్ హాజరై మాట్లాడారు.

విద్యార్థులు కోర్సులో చదివిన చదువును,నేర్చుకున్న నైపుణ్యాన్ని నిజ జీవితంలో అభివృద్ధి చెందడానికి ఉపయోగించుకోవాలని అన్నారు. అంకిత భావంతో పనిచేసి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్దులకు నైపుణ్యాలు నేర్పడంలో బాలాజీ విద్య సంస్థలకు పెట్టింది పేరు అని విద్యాసంస్థలు చైర్మన్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్ లో ఘనంగా ముందస్తు గణిత దినోత్సవ వేడుకలు

జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21(వుదయం) :భారతదేశ గర్వించదగ్గ గొప్ప గణిత శాస్త్రవేత్త శ్రీ శ్రీనివాస రామానుజన్ జన్మదినం ను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ విద్యా సంస్థలలో శనివారం ఘనంగా ముందస్తు గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీనివాస రామానుజన్ సేవలు చాలా విశిష్టమైనవని మరియు భారతదేశ గర్వించదగ్గ గొప్ప గణిత శాస్త్రవేత్త అని పాఠశాల నిర్వాహకులు స్థానిక కృష్ణా నగరంలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ,విద్యానగర్లోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్ట్ లో, శివవీధిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి జాతీయ గణిత దినోత్సవ వేడుకలకు హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి శ్రీ శ్రీనివాస రామానుజన్ గారి చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి ఘటించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు గణిత శాస్త్రం చాలా ముఖ్యమైనదని మరియు గణిత శాస్త్రం ద్వారా వారు వివిధ పోటీ పరీక్షలలో విజయాన్ని చాలా సులభంగా సాధించగలిగే అవకాశం ఉంటుందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు. ప్రతి విద్యార్థి గణిత శాస్త్రంలోని ప్రతి విషయాన్ని సమగ్రంగా, విశ్లేషణాత్మకంగా గ్రహించి సాధన చేసి, పట్టు సాధించి, విజయవకాశాలను మెరుగుపరచుకొని సమాజంలో అగ్రగామిగా కొనసాగాలని చెప్పారు. చిన్ననాటి నుండే శ్రీనివాస రామానుజన్ గారు గణిత శాస్త్రం పట్ల మక్కువ పెంచుకోవడమే కాకుండా వాటిలో నైపుణ్యం పొంది అనేక మార్గదర్శక సూత్రాలను రూపొందించి నేటికీ ప్రపంచంలో వారి సూత్రాలను అమలుపరచడం వారి కృషికి నిదర్శనమని చెప్పారు భారతదేశ ప్రభుత్వం వారు సేవలను గుర్తించి డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవ ప్రకటించి వారి సేవలకు గుర్తింపు ఇచ్చారని కొనియాడుతూ ప్రతి విద్యార్థి రామానుజన్ గారి అడుగుజాడల్లో పయనించి ప్రతిభను కనబరిచి అగ్రగామిగా ఉండాలని ఆకాంక్షించారు వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు చాలా ఆలోచింపచేసాయి. అదే విధంగా గణిత ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి శుభాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ ఉందా లేదా

ప్రధాన రహదారిపై నీరు ప్రవహిస్తున్న పట్టించుకోని వైనం.

లక్షెట్టిపేట డిసెంబర్ 21 (వుదయం ప్రతినిధి):- లక్షెటిపేట మున్సిపాలిటీలో మంచిర్యాల చౌరస్తా వద్ద నుండి వెళ్లే ప్రధాన రహదారి గత నాలుగు రోజులుగా మురికి నీరు ప్రవహిస్తూ దుర్గంధం వెదజల్లుతుందని కాలనీవాసులు తెలుపుతున్నారు.. అంతేకాకుండా నిత్యం రద్దీగా ఉండే రహదారిపై నీరు గుంటలాగా ఏర్పడి ప్రయాణికులకు ఇబ్బందులు అవుతుందని, ఏ సమయంలో ఎలాంటి ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితిలో ఉందని కాలనీవాసులు తెలుపుతున్నారు.. ప్రయాణికులు, కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న డోంట్ కేర్ అంటున్న మున్సిపల్ అధికారుల తీరు చాలా నిర్లక్ష్యంగా ఉందని, ఇప్పటికైనా సమస్య పరిష్కరించకుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని కాలనీవాసులు కోరారు.

ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న 2 స్టాఫ్ నర్స్ పోస్టులకు అర్హులైన అభ్యర్థుల దరఖాస్తులను ఆహ్వానం

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ డిసెంబర్ 21(వుదయం ప్రతినిధి): నల్గొండ జిల్లా ,పీఏ పల్లి మండలం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న (2) స్టాఫ్ నర్స్ పోస్టులను భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. ఔట్ సోర్సింగ్ వద్ధతిలో పనిచేసేందుకు ఆసక్తి ఉన్న పీఏ పల్లి మండలం లేదా చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన స్థానిక అభ్యర్థులు ఈ పోస్టులకు అర్హులని తెలిపారు. అలాగే అభ్యర్థులు జనరల్ నర్సింగ్ లేదా బిఎస్సీ నర్సింగ్ పూర్తి చేసి ఉండాలని, 18 నుండి 35 సంవత్సరాల లోపు వయసున్న అభ్యర్థులు ఇందుకు అర్హులని, పోస్టుల భర్తీ లో మహిళా అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి, ఆర్డిఓ, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి కమిటీ ఈ పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేస్తుందని, ఎంపికైన అభ్యర్థులు ఔట్ సోర్సింగ్ పద్ధతిన నెలకు 19500/- రూపాయల వేతనంతో పనిచేయాల్సి ఉంటుందని, పి ఏ పల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ఆవరణలోని క్వార్టర్స్ లొనే నివాసం ఉండాల్సి ఉంటుందని తెలిపారు. పై నిబంధనలకు కట్టుబడి పని చేసేందుకు ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు పై 2 స్టాఫ్ నర్స్ పోస్టులకు ఈ నెల 31 లోగా పి ఏ పల్లి మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారికి దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు.

మెతుకుసీమ గిరిజన బిడ్డలకు దక్కిన అపూర్వ గౌరవం

మెదక్, (2024 డిసెంబర్ 21 వుదయం ప్రతినిధి : వివిధ రాష్ట్రాల సంస్కృతి సంప్రదాయాలు విలువలు అందరికీ విస్తరించాలన్న ఉద్దేశంతో కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మధ్య ప్రదేశ్ లోని భోపాల్ లో నేషనల్ బాల రంగ్ ఫెస్టివల్ ను డిసెంబర్ 21, 22 తేదీలలో నిర్వహిస్తున్న మొదటి రోజు ఈ సాంస్కృతిక వేడుకకు తెలంగాణ రాష్ట్రం నుండి మెదక్ జిల్లా పాపన్నపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు గిరిజన సంప్రదాయాన్ని నృత్య రూపంలో ప్రదర్శించారు. చక్కని వేషధారణతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఎలాంటి రికార్డింగ్ ను వాడకుండా విద్యార్థులే వాయిద్యాలను వాయిస్తూ, సేవాలాల్ పాట పాడుతూ తీజ్ పండుగ ప్రాశస్త్యాన్ని ప్రదర్శించారు. మొత్తం 29 రాష్ట్రాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. వారి వెంట రాష్ట్ర కల్చరర్ కో ఆర్డినేటర్ గిరి, ఈ నృత్యానికి కొరియోగ్రఫీ చేసిన తెలుగు ఉపాధ్యాయులు అంజాగౌడ్, ఉపాధ్యాయులు కృష్ణ కాంత్, ఇందిర ఉన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ మాట్లాడుతూ... జాతీయ స్థాయి లో నృత్య ప్రదర్శన చేసే అవకాశం రావడం పాఠశాలకు దక్కిన అపూర్వమైన గౌరవమని అన్నారు. జాతీయ స్థాయిలో నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థులను పాలనాధికారి, జిల్లా విద్యాశాఖాధికారి రాదాకిషన్, ఏఎంవో సుదర్శన మూర్తి ,మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి, మండల విద్యాభిమానులు అభినందించారు.

పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి: తుమ్మల వీరారెడ్డి

చిట్యాల డిసెంబర్ 21(వుదయం ప్రతినిధి)బీ అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలోని కా, మేకల లింగయ్య స్మారక భవనంలో జరిగిన సిపిఎం మండల స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇండ్ల కోసం నిర్వహించే సర్వే ప్రకారం గ్రామ సభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక చేయాలని కోరారు. సొంత స్థలాలు లేని నిరుపేదలకు ప్రభుత్వమే భూమి కొనుగోలు చేసి ఇళ్ళ నిర్మాణం చేపట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కెటాయింపులో మంత్రి, శాసనసభ్యుల , అధికార పార్టీ నాయకుల జోక్యం కాకుండా కలెక్టర్, అధికారుల సమక్షంలో జరిపిస్తే తగిన న్యాయం జరుగుతుందని తెలిపారు. అరూరి శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, మండల పార్టీ కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య, మాజీ జడ్పీ టీ సీ మెంబర్ పాముసు గుళ్ళ అచ్చాలు, మండల నాయకులు కత్తుల లింగస్వామి, ఐతరాజు నర్సింహా, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, కల్లూరి కుమారస్వామి, మెట్టు నర్సింహా,లడే రాములు, ఐతరాజు యాదయ్య, వెంకన్న, రాములు, నరేష్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

ధ్యానం యోగాతో మానసిక ఆరోగ్యం

నారాయణపేట, డిసెంబర్ 21(ఎ.ఎం.ఎస్): ధ్యానం యోగాతో మానసిక ఆరోగ్యం లభిస్తుందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజర్ రామాంజనేయులు అన్నారు. అంతర్జాతీయ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నారాయణపేట ఎస్పీ పరేడ్ మైదానంలో పోలీసులతో ధ్యానం, యోగ చేయించారు. ధ్యానం యోగ చేసేందుకు ప్రతిరోజు సమయం కేటాయించాలని, సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల తల్లితండ్రుల రాస్తారోకో

మక్తల్, డిసెంబర్ 21(ఎ.ఎం.ఎస్): నారాయణపేట పట్టణంలోని కేజీబీవీ పాఠశాల ముందు శనివారం విద్యార్థుల తల్లితండ్రులు ఆందోళన చేపట్టారు. పది రోజులుగా ఉపాధ్యాయులు సమ్మెలో వుండటంతో క్లాసులు జరగడం లేదని, తమ పిల్లలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆందోళనకు పి డీ ఎస్ యు, ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. యాదగిరి వెళ్ళే రోడ్డుపై బైఠాయించారు. సమ్మెలో వున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

హుండీ ఆదాయం రూ. 41 లక్షల 96 వేలు

మెదక్, (2024 డిసెంబర్ 21 వుదయం ప్రతినిధి : తెలంగాణలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఏడుపాయల వన దుర్గా భవాని దేవస్థానం నందు శనివారం హుండీ లెక్కింపు నిర్వహించారు. శ్రీ రాజరాజేశ్వరి సేవా సమితి ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. 59 రోజులకు గాను హుండీ ఆదాయం 41 లక్షల 96 వేల 612 రూపాయలు వచ్చినట్లు ఈఓ చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్, దేవాదాయ శాఖ హుండీ ఇంచార్జ్ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడి విద్యార్థులకు అండ

మహబూబాబాద్ డోర్నకల్/ వుదయం ప్రతినిధి డోర్నకల్ సర్కార్ బడిలో చదువుకునే పేద విద్యార్థులకు చేదోడు వాదోడుగా హెచ్ఎం బండి నరసింహారావు,ఉపాధ్యాయుల బృందం,దాతలు నిలుస్తున్నారు.పూర్వ విద్యార్థులు బిక్కసాని రామకృష్ణ బృందం నిరుపేద బాలికలకు సైకిల్లు వితరణం చేశారు.శనివారం డీఈవో రవీందర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా రామకృష్ణ (ఆర్కే) మాట్లాడుతూ.. తాము చదువుకున్న పాఠశాలకు ఉపయుక్తకరంగా ఉండాలని తలంచి దూర ప్రాంతాల నుంచి ప్రభుత్వ పాఠశాలకు వస్తున్న బాలికలకు సైకిల్లు అందించడం సంతోషంగా ఉందన్నారు. వీరితోపాటు ప్రభుత్వ టీచర్లు సైకిల్లు అందజేశారు. లయన్స్ క్లబ్ సౌజన్యంతో 10 తరగతి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో.. మున్సిపాలిటీ చైర్మన్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం, లైన్స్ క్లబ్ అధ్యక్షుడు అప్పారావు, ఏ ఎస్ఐ ఇమామ్ ఖాన్, వార్డు కౌన్సిలర్ సురేందర్ జైన్, దాసరి మల్లేశం, టీచర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

పాఠశాల గ్రంథాలయాన్ని ప్రారంభించిన డీఈఓ రాము నాయక్

ధర్మపురి డిసెంబర్ 21(వుదయం విలేకరి):పట్టణంలో శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డీఈఓ కె. రాము నాయక్ గ్రంథాలయాన్ని ప్రారంభించారు. పాఠశాల ఉపాధ్యాయులు డా. గొల్లపల్లి గణేశ్ విజ్ఞప్తి మేరకు హైదరాబాద్ కు చెందిన వసంత టూల్స్ అండ్ క్రాఫ్ట్స్ రేణుక దయానంద రెడ్డి 30 వేల రూపాయల విలువ గల పుస్తకాలు,ఒక బీరువాను అందించారు.ఈ సందర్భంగా విద్యాధికారి దాతలను అభినంది స్తూ, విద్యార్థులు ఈ పుస్తకాల ద్వారా మంచి జ్ఞానాన్ని పొందా లని సూచించారు.ఈ కార్యక్రమం లో ఎంఈఓ ఎస్.సీతలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల మహేందర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొలిచాల శ్రీనివాస్,పాఠశాల ఉపాధ్యాయు లు కాసర్ల నరసింహ మూర్తి, జ్యోతి,వంశి, రమేష్, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

మెదక్, (2024 డిసెంబర్ 21 వుదయం ప్రతినిధి : మెదక్ జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్ పర్యటించనున్నారు. ఈనెల 25న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల దేవాలయం, 100 ఏళ్ల చరిత్ర కలిగిన మెదక్ చర్చ్, సందర్శించనున్నారు. అనంతరం కొల్చారం గ్రామం లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల తనిఖీ చేయనున్నారు. జిల్లా ఎస్పీతోపాటు, అదనపు ఎస్పీ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ అందజేత..

రాయపర్తి డిసెంబర్ 21(వుదయం ప్రతినిధి):మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ విద్యార్థులకు పౌష్టిక ఆహారము అందించడంలో భాగంగా తల్లిదండ్రులకు చొరవ చూపాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి అన్నారు.తదనంతరం లైన్స్ క్లబ్స్ వరంగల్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు 10వ తరగతి పరీక్షలో మంచి ఫలితాలు సాధించుటకు గాను 45 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం జరిగింది. అల్లాడి చంద్రమౌళి వారి జ్ఞాపకార్థము వారి కుమారుడు అల్లాడి సతీష్ కుమార్ మండలంలో గల అన్ని పాఠశాలలకు ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్ ను అందించారు. మెడిటేషన్ డే సందర్భంగా రాయపర్తి మండలంలో గల యోగా గురుకల్పనా మరియు విష్ణు పాఠశాలలోని విద్యార్థులకుమెడిటేషన్ సంబంధించిన అంశాల పైన విద్యార్థులకు ప్రయోగాత్మకంగా మెడిటేషన్ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెడిటేషన్ వల్ల మనిషి వారి యొక్క మానసిక స్థితి మరియు శరీరము తన ఆధీనంలోనికి ఉంటుంది కాబట్టి మెడిటేషన్ ఆరోగ్యానికి చాలా ఉపయోగపడుతుందని వారు సూచించారు. ప్రతి ఒక్కరూ సమయం కేటాయించి మెడిటేషన్ కు చేసినట్లయితే జీవితంలో వారికి చదువు పట్ల శ్రద్ధ పెరగడానికి ఉపయోగపడుతుందని సూచించారు. ఈకార్యక్రమాల్లోలైన్స్ క్లబ్ కు సభ్యులు బిల్లా బోస్ , రావుల అనిల్, నతీష్ మాట్లాడుతూ ఇదే పాఠశాలలో చదువుకొని ఇదే పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు వారికి తోచిన సహాయం చేయడంలో ఆనందము మరియు తృప్తిని ఇస్తుందని ఇకముందు కూడా విద్యార్థులకు ఏమైనా అవసరం ఉన్నట్లయితే మా వంతు సహకారంగా విద్యార్థులకు తప్పకుండా అందిస్తామని వారు హామీ ఇచ్చారు. పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులందరికీ చిన్న వయసు నుండే పౌష్టికాహారం అందించినట్లు అయితే వారు ఆరోగ్యంగా ఉంటారని సీజన్లో దొరికేటువంటి ఫ్రూట్స్ మరియు వివిధ రకాలైనటువంటి ఆహార పదార్థాలు అందించినట్లు అయితే ఆరోగ్యంగా ఉంటారని అట్టి విద్యార్థులకు మానసిక శారీరక దృఢత్వం పెరిగి చదువు పట్ల అవగాహన కలుగుతుందని కోరారు. 10వ తరగతి పరీక్షలు షెడ్యూల్ విడుదలైనందున విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు శ్రద్ధ పెట్టి విద్యార్థులను పాఠశాలకు క్రమం తప్పకుండా పంపిస్తూ ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులు చెప్పినటువంటి అంశాలను చదువుకోడానికి విద్యార్థులకు సహకరించి ప్రోత్సహించాలని కోరారు .విద్యార్థులు ప్రత్యేక తరగతులకు హాజరై ప్రతిరోజు ఉపాధ్యాయులు ఇచ్చేటువంటి వర్కు పూర్తి చేస్తూ ప్రత్యేక ప్రణాళికతో పరీక్షలకు సంసిద్ధులు కావాలనికోరారు.పాఠశాలఉపాధ్యాయులు జి ప్రవీణ్ రెడ్డి,రోజా రాణి, సురేందర్ ,సంధ్యారాణి, స్వామి, నరసింహులు బోధనేతర సిబ్బంది పాల్గొనారు.

సహజసిద్ధమైన పోషకాహారం పిల్లలకు అందించాలి

–ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ఆహారవత్సవం
–మండల విద్యాశాఖ అధికారిని శ్రీదేవి

ఖానాపురం డిసెంబర్ 21 వుదయం ప్రతినిధి:
పిల్లలకు విద్యార్థులకు సహజసిద్ధమైన పోషకహారాన్ని అందిస్తే పిల్లలు విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని విద్యార్థుల తల్లిదండ్రులకు మండల విద్యాశాఖ అధికారిని శ్రీదేవి తెలిపారు. మండలంలోని అశోక్ నగర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని తెలంగాణ ఆహారోత్సవంను ఉపాధ్యాయులు నిర్వహించడం అభినందనీయం అన్నారు.ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారిని మాట్లాడుతూ పిల్లల విద్యార్థుల పెరుగుదలకు పోషకాలతో కూడిన ఆహారం ప్రస్తుత పరిస్థితులు అవసరమని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలుపుతూ సహజ సిద్ధమైన పోషకాహారం అమృతంతో సమానమని విద్యార్థులకు తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె నరసింహులు ఉపాధ్యాయులు బాలాజీ, రజితదేవి, సాంబయ్య, రాజునాయక్,రజిత, జగ్గయ్య విద్యార్థుల

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

నర్సంపేట వుదయం ప్రతినిధి డిసెంబర్ 21. నర్సంపేట పట్టణంలోని అక్షరా ద ఇంటిగ్రేటెడ్ హై స్కూల్ నందు ప్రముఖ గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని నేషనల్ మాథమాట్టిక్స్ డే ను ఘనంగా నిర్వహించరు.ఈ కార్యక్రమనికి బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డా: వనజ రాజేంద్రప్రసాద్ రెడ్డి, బాలాజీ మహిళా కళాశాల ప్రిన్సిపల్ రామ్ రాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఏర్పాటు చేసినటువంటి మాథ్స్ ప్రాజెక్ట్ గ్యాలరీని వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం సివి రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నమస్కారించారు. తదుపరి కార్యక్రమాన్ని ఉద్దేశించి బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన గణిత మేధావులలో ఒకరిగా గుర్తింపు పొందిన భారతీయుడు శ్రీనివాస రామానుజన్ అని అన్నారు. గణిత శాస్త్రంలో రామానుజన్ సేవలు గుర్తింపు పొంది భారత ప్రభుత్వం ఆయన పుట్టినరోజును జాతీయ గణిత దినోత్సవంగా డిసెంబర్ 22న ప్రకటించిందని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను తిలకించి విద్యార్థులను అభినందించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాంరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు గణిత శాస్త్ర పరిజ్ఞానం పెంపొందించుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పిల్లలు సుమారుగా 100 పై గా గణిత శాస్త్ర మోడల్స్ మ్యాథమెటిక్స్ ఎక్స్పో లో భాగంగా ప్రదర్శించారని వివిధ రకాల గణితశాస్త్ర సూత్రాలు, పరిశోధనలు తయారుచేసి అది ఉపయోగించే విధానంలను తెలపడం సంతోషకరమన్నారు. రామానుజన్ గణిత శాస్త్రానికి చేసిన సేవలను మరోసారి వివరించి, గణిత శాస్త్రం చాల సులువుగా నేర్చుకోవచ్చునని అలాగే రామానుజం అతి చిన్న వయసులో గొప్ప గణిత శాస్త్ర మేధావి గుర్తింపు పొందారని పిల్లలందరూ మరో రామానుజన్ లాగా తయారు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి, అక్షర స్కూల్ ప్రిన్సిపాల్ భవాని, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఎస్సీ సెల్ కో కన్వీనర్ గా కే రాజయ్య ను ఎమ్మెల్యే సన్మానం..

రాయపర్తి డిసెంబర్ 21 (వుదయం ప్రతినిధి):పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి తెలంగాణ స్టేట్ ఎస్సీ – సెల్ కో కన్వీనర్ గా నియమించిన కందికట్ల రాజయ్య ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కందికట్ల రాజయ్య మాట్లాడుతూ షెడ్యూల్ కులాలకు అందాల్సిన సంక్షేమ పథకాలు అందే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి వారి సహకారంతో షెడ్యూల్ కులాలకు అందే ప్రతి సంక్షేమ ఫలాలు అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు. నాకు స్టేట్ కో కన్వీనర్ నియమించిన ఎస్సీ రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా నాయకులు, మండల నాయకులు నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్,మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మండల నాయకులు రెంటాల గోవర్ధన్ రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్యాంసుందర్, నాగేశ్వరరావు, శ్రీనివాస్ నాయక్ , పిరని ప్రవీణ్, కొత్తూరు గ్రామ పార్టీ నాయకులు , కాంగ్రెస్ మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ దయాకర్ నీ పరామర్శించిన టిజేయు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్

యాదాద్రి భువనగిరి / డిసెంబర్ వుదయం ప్రతినిధి : భువనగిరి పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ దాత్రాక్ దయాకర్ ఇటీవల బైక్ పై వెళుతుండగా ప్రమాదానికి గురయ్యారు. విషయం తెలిసిన వెంటనే తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండీ షానూర్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ప్రమాదం జరిగిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు షానూర్ మాట్లాడుతూ జర్నలిస్టులు వృత్తిపరంగా ప్రమాదానికి గురైనప్పుడు ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆదుకోవాలని, జర్నలిస్టులకు ప్రత్యేక నిధిని కేటాయించి సహాయ సహకారం అందించాలని, వారి కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. వారితో పాటు జర్నలిస్ట్ లు సక్రు నాయక్, సత్యం, సుజావద్దీన్, వరుణ్, సిరిల్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర ఆలయంలో వైభవోపేతంగా కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు

యాదాద్రి భువనగిరి/రాజాపేట, డిసెంబరు 21 వుదయం ప్రతినిధి : రాజపేట మండలం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయానికి అతి చేరువలోనున్న రఘునాథపురం లో వేంచేసియున్న కలియుగ ప్రత్యక్ష దైవం కోరిన కోరికలు తీర్చే అతి మహిమాన్వితమైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆరవరోజు శనివారం పర్వదినాన్ని పునస్కరించుకొని ఆలయ అర్చకులు సౌమిత్రి రఘునాథచార్యులు ప్రభాత వేళ తిరుప్పావై సేవా కాలం శ్రీ గోదాదేవి అమ్మవారి వ్రత పర్వ%శీ% మార్గాలి పశురాల పఠనం శ్రీ గోదా రంగనాథ స్వామి వారికి అష్టోత్తర శతనామార్చనలు ప్రత్యేక పూజలు వైష్ణవ సాంప్రదాయరీతిలో ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి తిరుప్పావై సేవా కాలం కార్యక్రమం మహిళల మంగళ హారతులతో భక్తుల గోవింద నామస్మరణతో భజనలతో పాశురాల పఠనం చేస్తూ శ్రీ స్వామివారికి అమ్మవార్లకు మంగళ హారతులతో మంగళ నీరాజనాలు పాడుతూ తులసి దళాలను సమర్పణ చేశారు ధనుర్మాస వైభవాన్ని తిరుప్పావై ఆరవ పాశుర విశిష్టతను ఆలయ అర్చకులు భక్తులకు ఈ విధంగా వివరించారు, ఆలయం లో అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నటువంటి ధనుర్మాస ఉత్సవములో భాగంగా 6వ రోజు. పాశురం వివరించారు.
''లివుళ్ళుం శిలంబిన కాణ్%కా%..ఉళ్ళం పుగుందు కుళిర్?ందేలోరెంబావాయ్లి"
భగవద్ కైంకర్యం లో అప్పుడే ప్రవేశించిన సౌందర్యవతి ఆయన గోపాంగనను మిత్ర సమూహములోకి చేర్చుకున్నారు. పక్షులకు ఉండబడే కాల జ్ఞానం తూచా తప్పకుండ పాటిస్తాయి అలానే మనము కూడా ఈ కాలాన్ని వృధా చేయక మంచి జ్ఞానాన్ని సంపాదించుకోవాలి. శకటాసుర సంహారం, పూతనా సంహారాన్ని ఈ పాశురం లో వర్ణించారు, అని ఆరవ పాశుర తాత్పర్యాన్ని వివరిస్తూ ఆండాళ్ దివ్య తిరువడిఘళే శరణం అంటూ అమ్మవారిని కీర్తిస్తూ ఆరవ పాశుర విశిష్టతను భక్తులకు తెలియజేశారు,అనంతరం భక్తుల గోత్ర నామాలతో అర్చనలు శ్రీ స్వామివారికి అమ్మవార్లకు విజ్ఞాపన చేస్తూ భక్తుల కోరికలు సంకల్పాలు నెరవేరాలని విన్నవించారు అనంతరం నైవేద్య నివేదనలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు సమర్పణ చేశారు ఈ కార్యక్రమంలో రఘునాథపురం తో పాటు చిన్న గౌరాయపల్లి సాది వెల్లి గౌరాయపల్లి గ్రామాల మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారి అమ్మవారి సేవలో తరించారు.

ఈ నెల 24 " సబ్బని సమగ్ర తెలంగాణ సాహిత్యం "గ్రంథం ఆవిష్కరణ

హైదరాబాద్ డిసెంబర్ 21 ( )బీశరత్ సాహితీ కళా స్రవంతి, కరీంనగర్ తెలంగాణ సాహిత్య వేదిక, కరీంనగర్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ కవి సబ్బని లక్ష్మీ నారాయణ రచించిన " సబ్బని సమగ్ర తెలంగాణ సాహిత్యం " గ్రంథం ఆవిష్కరణ ఈ నెల 24 మంగళ వారం సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ బుక్ ఫేర్ , కాళోజీ కళా క్షేత్రం (ఎన్టీఆర్ స్టేడియం) లో జరుగుతుందని పుస్తక రచయిత సబ్బని లక్ష్మీ నారాయణ తెలిపారు.ఇట్టి పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మరియు గ్రంథం ఆవిష్కర్తగా %మీజ% ప్రొఫెసర్ కోదండరామ్ విచ్చేసి గ్రంథం ఆవిష్కరణ గావిన్చానున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గారు హాజరు అవుతున్నారు.విశిష్ట అతిథిగా బోయినపల్లి హనుమంత రావు, భారత స్వాతంత్ర సమరయోధుల కుటుంబాల జాతీయ వేదిక అధ్యక్షులు, గౌరవ అతిథిగా ప్రముఖ కవి యాకూబ్ , హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షులు, ఆత్మీయ అతిథిగా సంగిశెట్టి శ్రీనివాస్ సాహితీవేత్త హాజరు అవుతున్నారు. సభాధ్యక్షత ప్రముఖ కవి సంకెపల్లి నాగేంద్ర శర్మ వహిస్తారు.

ఏపీజీవీబీ జనవరి 1-2025 నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకు గా మార్పు

–ఈ నెల 28, 29, 30, 31 తేదీలలో బ్యాంకు సేవలకు అంతరాయం
–అడ్డగూడూరు ఏపీజీవీబీ మేనేజర్ రాజేంద్రప్రసాద్

యాదాద్రి భువనగిరి / అడ్డగూడూరు డిసెంబర్ 21 డిసెంబర్ వుదయం ప్రతినిధి : రాష్ట్రంలోని మారుమూల గ్రామాల ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంకు జనవరి 2025 సంవత్సరం నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకు గా మారనుందని ఏపీజీవీబీ అడ్డగూడూరు శాఖ మేనేజర్ రాజేంద్రప్రసాద్ విలేకరుల సమావేశంలో తెలిపారు. శుక్రవారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సేవ విభాగం ఆదేశానుసారం 2025 జనవరి 1 నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంకు గా మారందని చెప్పారు. ఇందులో భాగంగా తెలంగాణలోని 493 ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంకు శాఖలు 9 రీజినల్ ఆఫీసులో తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం అవుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 28 29 30 31 తేదీల్లో బ్యాంక్ సేవలు నిలిచిపోతాయని ఖాతాదారులు గమనించాలని కోరారు. ఈ సమావేశంలో ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీణ్ క్యాషియర్ నాగరాజు పాల్గొన్నారు .

అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయండి

–శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సుదర్శన్ డిమాండ్

హైదరాబాద్ డిసెంబర్ 21 ( )బీఅక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలని, శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సుదర్శన్ డిమాండ్ చేసారు. ఈ మేరకు శనివారం సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికుమార్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒకపక్క జిహెచ్ఎంసి ని మరోపక్క తెలంగాణ ప్రభుత్వాన్ని బద్నాం చేస్తూ అవినీతికి అక్రమాలకు పాల్పడుతున్నారు.ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు ప్రతిరోజు పేపర్లలో టీవీలలో వీళ్ళ గురించి వస్తుంది కానీ చర్యలు మాత్రం తీసుకోవడం లేదు సర్కిల్ 16 సర్కిల్ 15 లో టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేసారు. త్వరలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిని టౌన్ ప్లానింగ్ అక్రమాలపై నివేదిక సమర్పించి వీళ్లను వీళ్ళపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సీఎం గారిని కోరడం పెరుగుతుంది తెలంగాణ ప్రభుత్వం జీతాలు తీసుకుంటూ అక్రమ నిర్మాణదారుల నుంచి డబ్బులు తీసుకోవడం దేనికి సంకేతం దీని పై సమగ్ర విచారణ జరిపించి ఈ అధికారుల పై చర్య తీసుకోవాల్సిందిగా సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ శ్రీ రవి కుమార్ గారికి నివేదిక సమర్పించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా జిహెచ్ఎంసి కమిషనర్ గారితో మీటింగ్ అని చెప్పి సరైన సమయానికి డ్యూటీకి రావడం లేదని ఆరోపించారు.

ప్రజా ప్రతినిధులకు ఆహ్వానం అందజేత

(వుదయంప్రతినిది) కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండల కేంద్రంలో ఈ నెల 22న జరగే అయ్యప్ప సామూహిక మండల మహా పడిపూజ మహోత్సవానికి వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజా ప్రతినిధులతో పాటు పలువురికి శనివారం అయ్యప్ప స్వామి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద అయ్యప్ప సేవా ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు పాముకుంట విద్యార్థినిలు ఎంపిక

యాదాద్రి భువనగిరి/ రాజాపేట, డిసెంబర్ 21 వుదయం ప్రతినిధి : ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా సీఎం కప్ 2024 పోటీలలో 18 సంవత్సరాల లోపు వాలీబాల్ పోటీలలో పాముకుంట ఉన్నత పాఠశాల విద్యార్థులు రెడ్డిబోయిన సాహితి, గోడుగు మనూష రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. శనివారం ఎంఈఓ చందా రమేష్ విలేకరులకు వివరాలు చెప్పారు. వీరిద్దరూ భువనగిరి లో జరిగిన పోటీలలో రాజపేట మండలం తరపున పాల్గొని రాష్ట్ర స్థాయి ఆడటానికి జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఈ నెల 23 నుండి జరిగే ఆటలలో రాష్ట్ర స్థాయి లో ఆడటానికి ఎంపిక అయిన వీరిద్దరిని మండల విద్యాధికారి చందా రమేష్ , ఎస్. జీ. ఫ్. మండల సెక్రటరీ పి. మధు వ్యాయామ ఉపాధ్యాయురాలు ఎ. ప్రభ, ఉపాధ్యాయులు అభినందించారు.

ఘనంగా అయ్యప్ప అరట్టు ఉత్సవం

జన్నారం,డిసెంబర్ 21(వుదయం విలేకరి) జన్నారం పట్టణంలో అయ్యప్ప స్వాములు అరట్టు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఆదివారం రోజున పట్టణంలోని అయ్యప్ప గుడి వద్ద మండల పూజ నిర్వహించనుండడంతో శనివారం రోజున అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాలకు బాదంపెల్లి గోదావరి నదిలో జలాభిషేకం చేశారు.అనంతరం ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్ లో ఉంచి ప్రధాన రహదారి గుండా ఊరేగింపు చేస్తూ అయ్యప్ప ఆలయం కు చేరుకున్నారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు,మహిళా భక్తులు పాల్గొన్నారు.

ప్రాధాన్యతా రంగాలకు అధిక రుణాలు అందిచాలి

–జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 21(వుదయం ప్రతినిధి): ప్రాధాన్యతా రంగాలకు అధిక రుణాలు అందిచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.శనివారం ఐడిఓసి కార్యాలయంలో డిఎల్సీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఅత్యధికంగా పంట రుణాలను ఇవ్వాలన్నారు.లబ్ది దారులకు జాప్యం లేకుండా రుణాలు అందివ్వాలని సూచించారు.రుణ లక్ష్యసాధనకు సమన్వయం అవసరమని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో పంట రుణ లక్ష్యం 1344.57 కోట్లు కాగా ఇప్పటివరకు 447.33 కోట్లు రుణ లక్ష్యం సాధించామన్నారు. రుణ లక్ష్య సాధనలో మరింత ప్రగతి సాధించేందుకు బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. జిల్లాలో పంట రుణాలు, ఎం.ఎస్.ఎం.ఇ,గృహ నిర్మాణాలు, ఎడ్యుకేషన్ రుణాలను క్షుణ్ణముగా సమీక్షించారు. బ్యాంకుల వారిగా వివిధ బ్యాంకు అధికారులతో వ్యవసాయ రుణాలను సమీక్షించారు. ప్రభుత్వ పథకాలు అమలులో లబ్ధిదారులకు ఎలాంటి జాప్యం లేకుండా రుణాలు అందించాలని ఆదేశించారు. బ్యాంకుల్లో పెండింగ్ లో ఉన్న యూనిట్లను బ్యాంకు అధికారులను తరుచూ సంప్రదించి రుణ ప్రక్రియ పూర్తి చేయాలి అన్నారు. రికవరీ శాతాన్ని పెంచేందుకు అధికారులు గ్రామ స్థాయిలో లబ్దిదారులకు అవగాహనా పరిచే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జ రైతు వేదికలల్లో ప్రతినెల సమావేశాలు చేపట్టి రుణ ప్రగతి పెంచేందుకు మండల స్థాయి అధికారులకు కృషి చేయాలి అన్నారు. అత్యధికంగా పంట రుణాలు ఇవ్వాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పాడి పరిశ్రమకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అదే విధంగా కోళ్ల ఫారాలు, సెరికల్చర్ యూనిట్లు నెలకొల్పేందుకు పెద్ద మొత్తంలో రుణాలు ఇచ్చే విధంగా కృషి చేయాలి అన్నారు. పట్టణ ప్రాంతములో వీది వ్యాపారులకు రుణాలు సకాలములో ఇవ్వాలన్నారు. ఇదేవిధంగా రుణ లక్ష్యాలను పెంచుతూ అత్యధిక మంది నిరుపేదలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంక్ అధికారులు సహకరించాలన్నారు. విద్యారుణాలు కూడా అధిక మొత్తంలో ఇవ్వాలని విద్యాభివృద్ధి కృషి చేయాలన్నారు. రికవరీ శాతం పెంచినపుడే బ్యాంకులో రుణాలు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేస్తాయని అధికారులు ఆ దిశగా కృషి చేయాలన్నారు. మహిళా శక్తి ప్రోగ్రాం కింద స్వయం సహాయక సంఘాల మహిళలకు మోడల్ సి ఎస్ సి కేంద్రాలు ప్రతి మండలానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఆర్ ఎస్ ఈ టి ఐ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు రూపొందించాన్నారు. రుణాలు పొందిన లబ్ధిదారులు రుణాల వినియోగంలో అధికారులు వెన్నంటి ఉండి నలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.బి.ఐ. ఎల్.డి.ఓ అలీ బాబా, డి.ఆర్.డి.ఏ., పి.నరేష్ ., ఎల్.డి.ఎం. ఎ.తిరుపతి, జిల్లా అధికారులు బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారిక పై అవగాహన సదస్సు...

కోరుట్ల డిసెంబర్ 21 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ పిఆర్బిఎం జూనియర్ కాలేజీలో జిల్లాస్థాయి మహిళా సాధికారిక సఖి సెంటర్ ఆధ్వర్యంలో మహిళా సాధికారిత పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారిక కోఆర్డినేటర్ అశ్విని పాల్గొని మాట్లాడుతూ మహిళలు వంటగదికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని వారికి పురుషులు కూడా సమాన గౌరవం అవకాశాలు కల్పించాలని సూచించారు అనంతరం సఖి సెంటర్ కోఆర్డినేటర్ లావణ్య మాట్లాడుతూ మహిళల పైన జరిగే దాడులను ఆపడానికి అవగాహన కల్పించారు దీనికి సంబంధించిన క్రిమినల్ కేసుల పైన కూడా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పోతానీ ప్రవీణ్ కుమార్ అవగాహన కల్పించిన అశ్విని లావణ్య లను ప్రశంసించి సత్కరించారు

విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికి తీయడానికి సైన్స్ ఫెయిర్ కార్యక్రమం

–ఉపయోగపడుతుంది
–జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 21(వుదయం ప్రతినిధి): విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికి తీయడానికి సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.శనివారం ఘనపురం మండలం చెల్పూరు కేటిపిపి లోని డి.ఏ.వి పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రారంబించారు.అనంతరం విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులును పరిశీలించి విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించడానికి సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని, విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవడం ద్వారా దేశాభివృద్ధికి తోడ్పడతారని తెలిపారు.ఇలాంటి సైన్స్ ఫెయిర్‌లు శాస్త్రజ్ఞానాన్ని ప్రజలకు చేరవేసే ఒక గొప్ప వేదికగా నిలుస్తాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలలో సైతం ప్రతిభ కనబరచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో కేటిపిపి సి.ఈ శ్రీప్రకాశ్, పాఠశాల ప్రిన్సిపల్ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జర పట్టించుకోని న్యాయం చేయండి సారూ.?

జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 21(వుదయం ప్రతినిధి):
జర పట్టించుకోని న్యాయం చేయండి సారు అంటూ బ్రతిమాలుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల గ్రామానికి చెందిన సిరంగి లక్ష్మి భర్త ప్రహ్లాద్ శనివారం ప్రకటనలో వేడుకున్నారు.పలిమెల శివారులోని సర్వే నంబర్. 20 గల భూమి వారసత్వంగా వస్తున్నా భూమిని కొన్ని రోజుల క్రింద మాజీ సర్పంచ్ భర్త అయిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు అక్రమంగా పట్టా చేసుకున్నాడని ఆరోపించారు. తాతలు తండ్రుల కాలం నుండి వారసత్వంగా తమ భూమి కి సంబంధించిన అన్ని ఆధారాలు ఉన్నాయని తెలిపారు. అక్రమంగా తమ భూమిని కబ్జా చేసుకున్న తమ భూమిపై విచారణ జరిపి న్యాయం చేయాలని అనేకసార్లు తాసిల్దార్, కలెక్టర్ లను కలిసినా ప్రయోజనం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తనకున్న రాజకీయ పలుకుబడిని ఆసరాగా చేసుకుని తమ భూమిని అక్రమంగా లాక్కున్నాడని తన రాజకీయ పలుకుబడికి భయపడి ఏ అధికారి న్యాయం చేయలేకపోతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.
భూమికి సంబంధించి ఆర్ ఐ,తహశీల్దార్ మోకాపైకి వచ్చి సెర్వే నెంబర్ 20 గల హద్దు మీదకు వెళ్లి ఆ భూమి కి గల హద్దుల వారితో మాట్లాడి పంచనామా ఇచ్చారని పంచనామా కాపీ తీసుకొని కలెక్టర్ ఆఫీస్ కి వెళ్తే మేము ఎం చెయ్యలేము అని సమాదానం ఇచ్చారని తెలిపారు. ఇదే కాకుండా రాజకీయ పలుకుబడిని అడ్డం పెట్టుకొని తన అనుచరులతో బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఇప్పటికైనా అధికారులు పూర్తి వివరాలు తెలుసుకొని తమకు న్యాయం చేయాలని కోరుతున్నట్లు తెలిపారు ఈ విషయం పై తాసిల్దార్ ను వివరణ కోరడానికి ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.?

రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్యను సన్మానించిన- కోవూరి సత్యనారాయణ గౌడ్

హైదరాబాద్ డిసెంబర్ 21 ( )బీరాజ్యసభ సబ్యునిగా ఎన్నికైన జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యను శనివారం ఆయన కార్యాలయంలో కాంటెస్టెంట్ ఎమ్మెల్యే,ఎంపీ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఆర్ కృష్ణయ్య ఉద్యమ బాటను స్ఫూర్తిగా తీసుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో విద్యా సంఘాల నేతలు, కుల సంఘాల నేతలు, మహిళా సంఘాల నాయకురాలు, బీసీ సంఘాల నాయకులు అందరూ కలిసికట్టుగా ఏకతాటిపై నడుస్తూ ప్రజా హక్కులను కాపాడుతూ ఉద్యమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అందరికీ పేరుపేరునా విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమం లో ఉదయ్ కుమార్ నేత, నీలం వెంకటేష్, బాలయ్య, రవి, వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నారు

జాతీయ గణిత దినోత్సవం జెడ్ పి హెచ్ ఎస్ బాలికల పాఠశాలలో ఘనంగా నిర్వాహణ

జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 21(వుదయం ప్రతినిధి):
మహాదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల బాలికల పాఠశాలలో శనివారం శ్రీనివాస రామానుజన్ జయంతి తోపాటు జాతీయ గణిత దినోత్సవమును ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులు గణిత శాస్త్ర ఉపాధ్యాయులు సుధారాణి ,సరిత దేవి మరియు బౌతికశాస్త్ర ఉపాధ్యాయులు మడక మదు ఆధ్వర్యంలో గణిత శాస్త్ర ప్రదర్శనను నిర్వహించారు విద్యార్థులు తయారుచేసిన వివిధ ఆర్టికల్స్, పజిల్స్ అన్నీ కూడా సందర్శకులను ఆశ్చర్యానికి గురి చేశాయి అందులో గణిత పదాలతో ఆటలు ,లెక్కలు ,సూత్రాలు రంగోలి మొదలగు విషయాలు సంక్షిప్తంగా అర్థమయ్యే విధంగా ప్రదర్శన చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి సరిత మాట్లాడుతూ గణిత శాస్త్రాన్ని కూడా సాంఘిక సామాజిక శాస్త్రంగా చూడాలని జీవితంలో ప్రతి ఒక్కరికి ఈ గణిత శాస్త్రం ప్రకారం ఉన్న సూత్రాల ద్వారానే జీవన విధానం కొనసాగుతుందని తెలియజేశారు అంతేకాకుండా విద్యార్థిని విద్యార్థులు ఈ శాస్త్రంలో మంచి ప్రావీణ్యం సంపాదించాలని సూచించారు అదేక్రమంలో ఎంఈఓ ప్రకాష్ బాబు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ యొక్క జీవన విధానం గురించి తెలియజేస్తూ మానవుని నిత్యజీవితంలో గణిత శాస్త్రం అనేది ప్రాముఖ్యత వహిస్తుందని తెలిపారు
ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఓలి పాషా , శీనివాస్,వీరేశం,వసుద ప్రియా, రజిత ప్రసూనా, ఫారజానా, దీపిక, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలన...

–జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్

కోరుట్ల డిసెంబర్ 21 (వుదయం ప్రతినిధి) జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ తెలిపారు శనివారం పెగడపెల్లి మండల కేంద్రంలో పలు వార్డులలో ఇళ్లులేని నిరు పేదలు సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా సర్వే సిబ్బంది చేస్తున్న ఇంటింటి సర్వేను తనిఖీ చేశారు యాప్ ద్వారా సర్వే చేపట్టాలని సూచించారు ఇందిరమ్మ పథకం కింద పూర్తి స్థాయి అర్హత గల నిరుపేద కుటుంబాలను గుర్తించి ఇండ్లు మంజూరు చేస్తానన్నారు పెగడపల్లి మండల కేంద్రంలో సర్వే చేసిన సరళిని పరిశీలించారు అనంతరం లబ్ధిదారులు యొక్క వివరాలను యాప్ ద్వారా పొందుపరుస్తున్న వివరాల నమోదు ప్రక్రియను స్వయంగా పరిశీలించి కలెక్టర్ దగ్గర ఉండి వివరాలను నమోదు చేయించారు ఈకార్యక్రమంలో కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు డిపిఓ రఘు వరుణ్ తహసిల్దార్ ఎంపీడీవో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల పంపిణి

–పదవున్న లేకున్నా. ప్రజలకు సేవ చేస్తూ ప్రజలతో ఉంటా
–మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..

పరకాల డిసెంబర్ 21 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణంలోని ఆర్.ఆర్.గార్డెన్స్ పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టుమిషన్ ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, పరకాల మాజీ శాసనసభ్యులు చల్ల ధర్మారెడ్డి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా పరకాల మరియు దామెర మండలాలకు చెందిన 650 మంది మహిళలకు కుట్టు మిషన్లు అందచేసారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. పదవున్నా లేకున్నా ప్రజల్లోనే ఉంటానని అన్నారు.సంవత్సర కాలంగా నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడింది.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన పనులకే శిలాఫలకాలు పెట్టె పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు.సంగెం,గీసుగొండ శివారులో కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమ ఏర్పాటుకు భూసేకరణకు రైతుల సహకారం ఎంతో ఉందని,వారి సహకారంతోనే 1350 ఎకరాల భూమి సేకరణ చేయడం జరిగిందన్నారు.భూమి కోల్పోయిన రైతులకు మంచి ధర కల్పించడమే కాకుండా ఎకరాకు 100 గజాల స్థలం కేటాయించడం జరిగిందన్నారు.వస్త్ర పరిశ్రమలో ఏర్పాటవుతున్న కంపెనీలలో శిక్షణ పొందిన మీ అందరికి ఉపాధి కల్పిస్తామని అన్నారు.అందుకోసమే నియోజకవర్గంలో ఉచితంగా కుట్టుమిషన్ లో శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు.అందుకు సహకరించిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు.మీకిచ్చిన కుట్టు మిషన్లతో మీ కుటుంబానికి ఆర్థికంగా ఆసరాగ ఉండేలా పనిచేసుకోవాలని మహిళలకు సూచించారు.త్వరలోనే మిగిలిన గ్రామాల మహిళలలకు కుట్టు మిషన్లు అందించారు.అదేవిధంగా ఆత్మకూరు,గీసుగొండ,సంగెం మండలాలలో కూడా ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటుచేస్తామని తెలిపారు.మహిళలు అన్ని రంగాల్లో మరింతగా రాణించాలని అన్నారు.మీ అందరి దీవెనలతో గత పది సంవత్సరాలు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసుకున్నామని గుర్తుచేశారు.గత సంవత్సరం జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మి మోసపోయామని ప్రజలు భావిస్తున్నారు.అధికారంలోకి రావడానికి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ఈ ప్రభుత్వం విఫలమైందన్నారు.
ప్రజాపాలన పక్కన పెట్టి రేవంత్ రెడ్డి కక్ష సాధింపుచర్యలకు పాల్పడుతున్నారని,ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టిస్తున్నారన్నారు.మీ అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదని,ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరేచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని,ప్రజల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు.సంవత్సర కాలం కాంగ్రెస్ పాలన వాళ్ళ మల్లి 5 ఏండ్లు వెనక్కి వెళ్లిందన్నారు.
ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..ఇంత గొప్పగా కార్యక్రమ ఏర్పాటుకు కృషి కమిటీ సభ్యులను అభినందించారు. జనగామలో ఏర్పాటుచేయాల్సిన కుట్టుమిషణ్ శిక్షణ కేంద్రాలను చల్లా ధర్మారెడ్డి కోరిక మేరకు పరకాల నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఎవరైతే కుట్టుమిషన్ శిక్షణ పొంది సర్టిఫికెట్ పొందుతారో వారికే కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమలో ఉద్యోగాలు కల్పిస్తామన్నారు.మీకిచ్చిన మిషన్లపై పనిచేస్తూ ఆర్థికంగా పురోగతి సాధించి మీ కుటుంబానికి ఆసరాగా ఉండాలని ఆకాంక్షించారు.కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమ ఏర్పాటుకోసం భూసేకరణలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారు ఎంతో కృషిచేసారు.ప్రపంచ దేశాల్లోని గొప్ప పేరుగాంచిన పరిశ్రమల ఏర్పాటుకు కేసీఆర్,కేటీఆర్ శ్రమ ఎంతో ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు.ఆరు నెలలుగా కేటీఆర్ పై అక్రమ కేసులు పెట్టి జైల్లో వేయాలని రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారన్నారు.
మీ కేసులకు,కుట్రలకు భయపడే వాళ్ళం కాదన్నారు.
ఈ కార్యక్రమంలో పరకాల, నడికూడ,పరకాల పట్టణ, దామెర మండలాల ప్రజాప్రతినిధులు,మాజీ ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవ్యవస్థకి ఉద్యోగులే అవయవాలలాంటివారు

జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 21(వుదయం ప్రతినిధి): న్యాయవ్యవస్థకి ఉద్యోగులే అవయవాలలాంటివారు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నారాయణ బాబు అన్నారు.శనివారం జిల్లా అసోసియేషన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికల అధికారిగా జి. అనితవాని వ్యవహరించగా, జ్యూడిషల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆల్ ఇండియా సెక్రటరీ కుమ్మరి జగన్నాథం ఎన్నికైన వారికి నియామక పత్రాలు అందజేశారు.అధ్యక్షులుగా ఒళ్లాల సదానందం, ప్రధాన కార్యదర్శిగా పాలకుర్తి సాయి చరణ్, ట్రేజరీర్ గా కే. స్వప్న, గౌరవ అధ్యక్షులుగా జి. అనితవాని, అసోసియేట్ ప్రెసిడెంట్ గా జి. అనిత, ఉపాధ్యక్షులుగా వి. శాంత, టి. రజిత, కే. జగదీశ్వర్ రెడ్డి, ఆర్గనైసింగ్ సెక్రటరీ గా కే. శ్రీకాంత్, జాయింట్ సెక్రటరీ లుగా ఎన్. శ్రీజ, సిహెచ్. కరుణ శ్రీ, సఫ్ఫాన్, లేడీ రెప్రెసెంటేటివ్ గా బి. ప్రతిమ, స్పోర్ట్స్ సెక్రటరీ గా ఎస్. బన్నీ వైష్ణవి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జి. శివ, సిహెచ్. అనూష, రఘువీర్, బి. ప్రసూన, డి. సౌజన్య, ఆర్. చైతన్య, బి. దీపిక రాథోడ్, పి. రజిత లు ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి మరియు కార్యవర్గ సభ్యులు అందరిని ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శరీరం బాగుండాలంటే అవయవాలు అన్ని బాగుండాలి అలాగే న్యాయవ్యవస్థ బాగుండాలంటే ఉద్యోగులు అందరూ బాగుండాలని అన్నారు

24 గంటల దీక్ష ను విజయవంతం చేయాలని పిలుపు కరపత్రాలు విడుదల

కాసిపేట డిసెంబర్ 21 (వుదయం విలేకరి):
ఈ నెల 24 వ తేదీ ఉదయం 9 గంటల నుండి 25 వ తేదీ ఉదయం 9 గంటల వరకు ఎస్ రాములు నాయక్ మాజీ ఎమ్మెల్సీ యూనియన్ అధ్యక్షులు ఫ్యాక్టరీ గేటు ముందు ఏటీఎం సమీపంలో చేయనున్న 24 గంటల దీక్షను విజయవంతం చేయాలని కోరుతూ దేవాపూర్ సిమెంట్ ఫ్యాక్టరీ ముందు కరపత్రం విడుదల చేసిన యూనియన్ నాయకులు ప్రజా సంఘాల నాయకులు తట్ర భీమ్రావు,వై శ్రీనివాస్, కొమ్మల బాపు, కనక రాజు,సామ రాజిరెడ్డి, రామిళ్ళ కిష్టయ్య, సతీష్ రెడ్డి,సంద్ర భూమయ్య, గుండా శ్రీనివాస్, ముల్కాల రాములు కార్మికులు24 గంటల దీక్ష ను విజయవంతం చేయాలని పిలుపు కరపత్రాలు విడుదల.

శానిటరీ సిబ్బంది తనిఖీలు...

–నాణ్యత పాటించని పలువురికి హెచ్చరికలు...

కోరుట్ల డిసెంబర్ 21 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణంలో గత కొంత కాలంగా ఆహార కల్తీ నిరోధక అధికారుల ఆకస్మిక దాడుల్లో అనేక విషయాలు వెలుగుచుస్తున్నాయి అదే కోవలో జగిత్యాల మునిసిపల్ శానిటరీ విభాగం అధికారులు సిబ్బంది తమ పరిధిలో చేవడుతున్న తనిఖీల్లో విన్తూపోయే విషయాలు వెలుగుచుస్తున్నాయి శనివారం పట్టణంలోని అన్నపూర్ణ చౌరస్తాలోని ఫాస్ట్ ఫుడ్ మిర్చి బండ్లు ఇతర ఆహార విక్రయ బండ్లపై ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు పారిశుధ్య ప్రమానాలను పాటించని పలువురిని హెచ్చరించారు ఈకార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి సిబ్బంది లక్ష్మణ్ లక్ష్మి నారాయణ తోపాటు పలువురు పాల్గొన్నారు

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న చేన్నమనేని శ్రీనివాసరావు

కోరుట్ల డిసెంబర్ 21 (వుదయం ప్రతినిధి) సిఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్నమనేని శ్రీనివాసరావు తన జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు స్వామివారి శేష వస్త్రాన్ని కప్పి తీర్థ ప్రసాదాలు అందజేశారు

వాలీబాల్ నెట్ క్రీడ సామాగ్రి అందజేత బీసీ జిల్లా అధ్యక్షులు కందూరి అయిలయ్య

కుకునూర్ పల్లి డిసెంబర్ 21/వుదయం:లకుడారం గ్రామ యువతకు వాలీబాల్ నెట్టు క్రీడా సామాగ్రిని కందూరి అయిలయ్య అందజేయడం జరిగింది గత పది రోజుల నుండి సీఎం కప్పు కు సంబంధించిన ఆటల పోటీల్లో లకుడారం గ్రామ యువకులు సిద్దిపేట జిల్లా వాలీబాల్ టోర్నమెంట్లో జిల్లా స్థాయిలో సీఎం కప్పు తీసుకోవడం జరిగింది అలాగే రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంటులోకి లకుడారం గ్రామ యువకులను సెలెక్ట్ చేసి తీసుకోవడం జరిగింది యువకులను కందూరి అయిలయ్య అభినందించి రాష్ట్రస్థాయిలో లకడారం గ్రామం మంచి పేరు తీసుకురావాలని కోరడం జరిగింది

సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం 18 వ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలి

యాదాద్రి భువనగిరి / తుర్కపల్లి : డిసెంబర్ 21 (వుదయం ప్రతినిధి) :సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా 18వ వార్షికోత్సవ మహాసభను విజయవంతం చేయాలని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు దాసోజు సత్యనారాయణ చారి అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో 18 వ వార్షికోత్సవ మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 25వ తేదీ నల్లగొండలో నిర్వహిస్తున్న 18వ వార్షికోత్సవ మహాసభకు మండలంలోని గ్రామీణ వైద్యులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి, ప్రధాన కార్యదర్శి దుగ్యాల రవికుమార్, ఉపాధ్యక్షుడు కసిర బోయిన బాలయ్య, కళ్యాణం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు ఎడమ కాలువ పనులను ఈనెల 25 లోపు పూర్తిస్థాయిలో మొదలుపెట్టాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ డిసెంబర్ 21(వుదయం ప్రతినిధి): బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు కింద ఎడమ కాలువ పనులను ఈనెల 25 లోపు పూర్తిస్థాయిలో మొదలుపెట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రెవెన్యూ ,ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఆమె నల్గొండ ఆర్డిఓ కార్యాలయంలో రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులతో బ్రాహ్మణ వెల్లేముల ఎడమ కాలువ పనులపై సమీక్ష నిర్వహించారు. ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం కింద కాలువల నిర్మాణానికి ఇదివరకే రాష్ట్ర ప్రభుత్వం 32 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందని, ఇందులో భాగంగా ప్రత్యేకించి బ్రాహ్మణ వెల్లేముల లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ పనులు మొదలు పెట్టాలన్నారు.ఈ కాలువ వెల్లే గ్రామాల రైతుల నుండి సేకరించిన భూములకు సంబందించిన పాసుబుక్కులు,ఇతర ధ్రువపత్రాలు ,అక్విటేన్స్ లను సేకరించి ఈనెల 25 లోపు పూర్తిస్థాయిలో కాలువ పనులు మొదలుపెట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు డిప్యూటీ ఇంజనీర్ విఠలేశ్వర్, నల్గొండ తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

తొలి చుక్క రత్నమాంబ చేసిన సేవలు చిరస్మరణీయం

యాదాద్రి భువనగిరి / తుర్కపల్లి : డిసెంబర్ 21 (వుదయం ప్రతినిధి) :మాత తొలిచుక్క రత్నమాంబ ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు దేవరకొండ నాగరాజు అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలోని శ్రీ నర్వశక్తి స్వరూపిణి మాత ఆలయ ప్రాంగణంలో తొలిచుక్క రత్నమాంబ ద్వాదశ దినకర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా నాలుగు జిల్లాల ప్రజలకు ఆరాధన సేవ కార్యక్రమాలను నిర్వహిస్తూ, శ్రీమాతా ఆశ్రమాన్ని స్థాపించి భక్తుల సాధక బాధకాలను తీరుస్తూ ప్రజా సంక్షేమమే తన జయంగా భావించి ఎన్నో రకాల సమస్యలతో వచ్చిన భక్తులకు పరిష్కారం చూపించి అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓంకార్ ఆశ్రమం సభ్యులు, శ్రీ మాతా ధార్మిక సేవ సమితి సభ్యులు, నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు, కొట్టాల యాదగిరి, వేముల సుధాకర్, పత్తేపురం నరసింహులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

నిరుపయోగంగా ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలు....

పినపాక నియోజకవర్గం డిసెంబర్21(వుదయం ప్రతినిధి): ఒక డాక్టరు, అటెండరు... వైద్య సేవలు అందిస్తుంటారు కేవలం పేపర్ల కు అటెండెన్స్ కు మాత్రమే పరిమితం అవుతూ తమ ఉద్యోగాన్ని నిర్లక్ష్యంగా చేస్తూ ఉండటం రోగులకు తమ సేవలు అందించాల్సిన డాక్టర్లు సిబ్బంది అందుబాటులో లేకపోతే కేవలం నామమాత్రంగా వచ్చి వెళ్లిపోవడం వంటి చర్యలపై స్థానికులు కూడా అసహనం వ్యక్తం చేస్తూ ఇటువంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం ఆర్లగూడెం గ్రామంలో ఓ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఉందని చాలామందికు తెలియదంటే ఆశ్చర్యంగా ఉంటుంది. వారు ఎప్పుడు వస్తారు ఎప్పుడు వెళ్తారు తెలియని పరిస్థితి ప్రస్తుతం గ్రామంలో చోటుచేసుకుంది. అలాగేభద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామంలో కూడా ఇటువంటి సంఘటన చోటు చేసుకుంటుంది అక్కడ ఒక డాక్టర్ ఒక అటెండర్ పనిచేస్తున్నారు .ఇద్దరికి జీతాలు 50 వేలు పైనే ప్రభుత్వ చెల్లిస్తుంది. ఎన్నో సంవత్సరాలుగా ఇక్కడ ఆయుర్వేద వైద్యశాల ఉంది కానీ పేరుకే తప్ప వైద్య సేవలు మాత్రం ప్రజలకి అందటం లేదు అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉన్నత వైద్యాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేసి ఇక్కడ ఆయుర్వేద వైద్య సేవలు ప్రజలకి అందుబాటులోకి ఉండేలాగా తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.ఎప్పటికప్పుడు సెలవులు పెడుతూ ఆసుపత్రి వైపు చూడని పరిస్థితిలో వైద్యశాల డాక్టరు, సిబ్బంది ఉన్నారు. స్టోర్ రూమ్ ని తలపిస్తోన్న ఆయుర్వేద వైద్యశాల. రెండు రూములకు తాళాలు వేసిన పరిస్థితి.దుమ్ముగూడెం లో శివారు ప్రాంతంలో ఉండటంతో అది ఎవరు గమనించిన పరిస్థితి ప్రస్తుతం కొనసాగుతుంది అక్కడ ఆసుపత్రి ఉంది అనేది ఆ ప్రాంతవాసులకు తెలియదు ఏదో ఒక ఆఫీస్ ఉంది ఎప్పుడో వస్తారు ఎప్పుడో పోతారు అంతేగాని అది ఆసుపత్రి అని వారికి తెలియని పరిస్థితి. గిరిజన గ్రామాల్లో ఇటువంటి ఆయుర్వేద వైద్యశాలలో చాలా ఉన్నాయి కానీ అక్కడ ఆ డాక్టర్లు వస్తున్నారా లేదా సిబ్బంది పని చేస్తున్నారా లేదా క్షేత్రస్థాయిలో పరిశీలన లేకపోవడంతో ఈ యొక్క డాక్టర్లు సిబ్బంది వారు ఇష్టం వచ్చినట్లుగా వస్తూ పోవడం జీతాలు తీసుకోవడం తప్ప అక్కడ వైద్య సేవలు మాత్రం లభించడం లేదని జగమెరిగిన సత్యం.భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ఆయుర్వేద వైద్యశాలలో ఇదే పరిస్థితి కొనసాగుతూ ఉంది ఎందుకంటే అక్కడ బయోమెట్రిక్ లేకపోవడంతో వారు వచ్చి వారంకోసారి అటెండెన్స్ లు వేసుకుంటూ జీతాలు తీసుకుంటున్నారని విమర్శలు వినిపిస్తూ ఉన్నాయి.

ప్రభుత్వ ఉద్యోగం అంటే ఎంతో బాధ్యతగా ప్రజలకు సేవ చేయడానికి ప్రభుత్వం ఇచ్చినటువంటి అవకాశం ఆ అవకాశాన్ని ఇలా కొంతమంది డాక్టర్లు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కేవలం జీతాలు తీసుకుంటూ ప్రభుత్వ లక్ష్యాన్ని పక్కనపెట్టి నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల తీవ్ర వ్యతిరేకత కనిపిస్తూ ఉంది.

ఇలా చేసిన వారిపై పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేసి తగిన చర్యలు తీసుకుంటే ప్రజలకు వైద్య సేవలు అందించే డాక్టర్లు సిబ్బంది తప్పనిసరిగా రాబోయే రోజుల్లో వారందరికీ వైద్య సేవలు అందిస్తూ ప్రభుత్వ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లే అవకాశం ఉందని ఇటువంటి వారిపై కలెక్టర్ వైద్యశాఖ ఉన్నతాధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఎవరైతే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో వారిపై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఏది ఏమైనా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఆయుర్వేద వైద్యశాలలు ఉన్నా లేనట్టే వారి సేవలు మాత్రం పేపర్లకు మాత్రమే కనిపిస్తూ ఉన్నాయి కానీ క్షేత్రస్థాయిలో వారి సేవలు ప్రస్తుతం లేవు అని కచ్చితంగా బల్లగుద్ది చెప్పొచ్చు.

అటువంటి డాక్టర్లు సిబ్బంది ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ ఇష్టానుసారంగా వస్తూపోతూ కేవలం నామమాత్రంగా వ్యవహరించడాన్ని పరిగణలోకి తీసుకొని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు

మెతుకుసీమ గిరిజన బిడ్డలకు దక్కిన అపూర్వ గౌరవం

– నేషనల్ బాలరంగ్ ఫెస్టివల్ కు తెలంగాణ నుండి పాపన్నపేట విద్యార్థులు

పాపన్నపేట డిసెంబర్21(వుదయం ప్రతినిధి): వివిధ రాష్ట్రాల సంస్కృతి సంప్రదాయాలు విలువలు అందరికీ విస్తరించాలన్న ఉద్దేశంతో కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మధ్యప్రదేశ్ లోని భోపాల్ లో నేషనల్ బాల రంగ్ ఫెస్టివల్ ను డిసెంబర్ 21 ,22 తేదీలలో నిర్వహించడం జరిగింది. ఈ సాంస్కృతిక వేడుకకు తెలంగాణ రాష్ట్రం నుండి మెదక్ జిల్లా పాపన్నపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు గిరిజన సంప్రదాయాన్ని నృత్య రూపంలో ప్రదర్శించారు .చక్కని వేషధారణతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఎలాంటి రికార్డింగ్ ను వాడకుండా విద్యార్థులే వాయిద్యాలను వాయిస్తూ, సేవాలాల్ పాట పాడుతూ తీజ్ పండుగ ప్రాశస్త్యాన్ని ప్రదర్శించారు. వారి వెంట రాష్ట్ర కల్చరర్ కో ఆర్డినేటర్ గిరి ,ఈ నృత్యానికి కొరియోగ్రఫీ చేసిన తెలుగు ఉపాధ్యాయులు అంజాగౌడ్ , ఉపాధ్యాయులు కృష్ణ కాంత్ , ఇందిర ఉన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నృత్య ప్రదర్శన చేసే అవకాశం రావడం పాఠశాలకు దక్కిన అపూర్వమైన గౌరవమని అన్నారు. జాతీయ స్థాయిలో నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థులను జిల్లా విద్యాశాఖాధికారి రాదాకిషన్ ,ఏఎంవో సుదర్శన మూర్తి , మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి , మండల విద్యాభిమానులు అభినందించారు.

నేడు ఏడుపాయలకు గవర్నర్ విష్ణుదేవ్ వర్మ

– ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

పాపన్నపేట డిసెంబర్21(వుదయం ప్రతినిధి): తెలంగాణలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల శ్రీ వన దుర్గామాతను ఆదివారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దర్శించుకోనున్నారు. ఈ నేపథ్యంలో మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి శనివారం ఏడుపాయల దేవస్థానం వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం మెదక్ సీఎస్ఐ చర్చి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మెదక్ జిల్లాకు విచ్చేస్తున్న గవర్నర్... ముందుగా ఏడుపాయల వన దుర్గామాతను దర్శించుకుని అనంతరం మెదక్ సిఎస్ఐ చర్చిని సందర్శించనున్నారు. గవర్నర్ పర్యటన సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ నగేష్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన మాజీ ఎమ్మెల్యే

పటాన్‌చెరు, డిసెంబర్ 21(ఎ.ఎం.ఎస్): నిజాంపేట్ మండలం మునిగేపల్లి గ్రామానికి చెందిన పి. సత్యమ్మకు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ. 30, 000 ల చెక్కును ఆమె కుమారుడు పుట్టి కాశీరాంకు శనివారం నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి అందజేశారు. ఆయనతో పాటు సాయిరెడ్డి, నవబ్ పటేల్, మన్నెలింగం, కుక్కల గంగారం, మచ్చారి అల్లమయ్య, సాయిలు, తదితరులు ఉన్నారు.

ఏడు నందులను పొందిన కాశీ విశ్వనాథ్

చిలుకోటి కాశీ విశ్వనాథ్ కథా రచయిత, నటుడు. 7 నంది అవార్డులు ఆయన సొంతం చేసుకున్న ప్రతిభా శాలి. వెయిట్ లిఫ్టింగ్ లో దిట్ట. ఒకే ఏడాది 11 చిత్రాలు చేసిన ఘనత ఆయనదే. ఆయన వ్రాసిన "ఓ వర్షం కురుసిన రాత్రి" కథకు స్పందించి, ప్రఖ్యాత రచయిత రాచకొండ విశ్వనాథశాస్త్రి స్వయంగా ఆయన యింటికి వెటళ్ళి అభినందించడం విశేషం. వివిధ రంగాల్లో చూపుతున్న ప్రతిభకు నిదర్శనంగా ఆసియా ఖండం విశిష్ట వ్యక్తిగా ఏషియా బుక్‌లో స్థానం పొందడం గమనార్హం. చిరంజీవి, శోభన్‌బాబు, రాజేంద్ర ప్రసాద్, కృష్ణ, సావిత్రి, అంజలి, షావుకారు జానకి, శ్రీదేవి, జయప్రద లాంటి ఎందరో ప్రముఖ నటులతో కలిసి పని చేశారు. దాదాపు 70 చిత్రాలకు రచయితగా ఆయన ఉన్నారు. అగ్రశ్రేణి దర్శకులు రేలంగి నరసింహారావు, రాజాచంద్ర, విజయ బాపినీడు, దాసరి నారాయణరావు వంటి ప్రముఖ దర్శకుల వద్ద చిత్రాలకు రచయితగా పని చేసిన ఆయన మంచిపేరు తెచ్చు కున్నారు.విశ్వనాథ్ విశాఖపట్నంలో కోటి అప్పలస్వామి, బుచ్చమ్మ దంపతులకు 1946లో జన్మించారు. ఆయన పూర్తి పేరు చిలుకోటి కాళీ విశ్వేశ్వరరావు. ఆయన పేరును కాశీ విశ్వనాథ్ గా తన పాఠశాల రోజులలో తెలుగు ఉపాధ్యాయులు మార్చారు. ఆయన విశాఖపట్నం లోని ఎ.వి.ఎన్ కళాశాలలో చదివారు. ఆయన ఆంధ్రా విశ్వ విద్యాలయంలో వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో క్రీడలలో, రంగస్థల ప్రదర్శనలలో కూడా పాల్గొన్నారు. అతను ఒక జాతీయ వెయిట్ లిఫ్టర్ మరియు మూడు సార్లు విశ్వవిద్యాలయ ఛాంపియన్షిప్స్ గెలిచారు. ఆయన రాష్ట్రస్థాయి పోటీలకు కూడా వెళ్ళారు. విద్యాభ్యాసం తరువాత ఆయన 1966 లో విశాఖపట్నం పోర్టు ట్రస్టులో అకౌంటెంట్ గా ఉద్యోగం చేశారు.ఆయన 1968 లో తన రచనా ప్రస్థానాన్ని , అలాగే సినిమా ప్రస్థానాన్ని ''రామాయణంలో పిడకలవేట'' సినిమాతో 1980లో ప్రారంభించారు.అయన సుమారు 131 సినిమాలకు స్క్రిప్ట్, సంభాషణలు వ్రాసారు. సుమారు 120 కథలు, 28 నవలలు, 43 నాటికలు, అనేక సినిమాలకు కథలు వ్రాసారు. ఆయన 37 సినిమాలలో నటించారు. ఆ కారణంగా సినీ పరిశ్రమలోని అందరు దర్శకులు, నిర్మాతలు నటీ నటులతో ఆయనకు మంచి పరిచయాలు ఉండేవి. ఆయన 52 సినిమాలలో నటించారు. "కళా సాగర్, మానవత్వానికి మరో కోణం, ట్రెండ్ మారింది" వంటి తన నాటకాలకు నంది అవార్డులు కూడా అందుకున్నారు. ఆయనకు మొత్తం ఏడు నంది అవార్డులు వచ్చాయి. వాటిలో మూడు నందులు సినిమా కథలకు, మూడు నందులు నాటకాలకు, ఒక నంది దర్శకత్వానికి వచ్చాయి.1980 లో సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు. తెలుగు విశ్వవిద్యాలయం పురస్కారం, ఎన్టీఆర్ స్మారక అవార్డు అందుకున్నారు. చిలుకోటి కాశీ విశ్వనాథ్ 2015 డిసెంబరు 22న గుండెపోటుతో మరణించారు.

ఆస్ట్రేలియా తెలుగు మహిళల అంతర్జాతీయ చీరల దినోత్సవం హంగామా

హైదరాబాద్, డిసెంబర్21వుదయం ప్రతినిధి): ఆస్ట్రేలియా రాజధాని క్యాన్‌బెరా నగరంలోని హయత్ హోటల్‌లో నిర్వహించిన అంతర్జాతీయ చీరల దినోత్సవంలో భారత దేశ సంతతికి చెందిన మహిళలు అందమైన చీర కట్టుతో వేదికను సుసంపన్నం చేయడం విశేషం. ఆ ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీమతి జానకి కెప్లెన్ డా: బుర్ర మధుసూదన్ రెడ్డి దంపతులు హాజరై భారతీయ మహిళ కే ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న చీరలు ప్రపంచవ్యాప్త మహిళా లోకానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని, పాశ్చాత్య మహిళలు సహితం భారతీయ చీరలు ధరించడానికి ఉత్సాహం చూపిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 13 ఏండ్ల అభిషా రెడ్డికి తొలి సారి నూతన చీరను ధరింపజేసి ''అంతర్జాతీయ చీరల దినోత్సవానికి వన్నెతేవడం సంతోషదాయకమని ముఖ్య అతిథులు అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ వయస్సుల మహిళామణులు తనకు ఇష్టమైన చీరలు ధరించి వేదికపై మెరుపు ప్రదర్శనలు ఇవ్వడం, వారి ఉత్సాహాన్ని చూసి పురుషులు చప్పట్ల దుప్పట్లు కప్పడం జరిగింది. డిజిటల్ యుగంలో భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు మరుగున పడుతున్న వేళ ఆస్ట్రేలియాలో స్థిరపడిన కుటుంబాలు మన పండుగలు, మన దైన కట్టు బొట్టులను కొనసాగించడం హర్షదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు క్యాన్‌బెరా నగర తెలుగు కుటుంబాలు పాల్గొని చీరల ఉత్సవానికి రంగులు అద్దారు. ఈ కార్యక్రమ నిర్వకులు శ్రావణి అభిలాష్ రెడ్డి, సుధా రమణి, అవంతి ప్రేమ్, ప్రశాంతి సతీష్‌లతో పాటు పలు కుటుంబ సభ్యులు పాల్గొని చీరల్లో మెరిసి పోయారు. ఆస్ట్రేలియాలో తెలుగు కుటుంబ మహిళలు నిర్వహించిన అంతర్జాతీయ చీల దినోత్సవం

ప్రపంచం మెచ్చిన భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్

భారతీయ గణితశాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ 125వ జయంతి సందర్భంగా 2012లో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రకటనకు స్పందనగా ప్రతి ఏట 22 డిసెంబర్‌న దేశవ్యాప్తంగా విద్యాలయాలు, యూనివర్సిటీలు, పౌరసమాజం ఘనంగా "జాతీయ గణితశాస్త్ర దినోత్సవం (నేషనల్ మ్యాథమాటిక్స్ డే)" నిర్వహించడం కొనసాగుతున్నది. మానవ జీవన విధానంతో పాటు శాస్త్రసాంకేతిక అభివృద్ధికి గణితశాస్త్రం నిర్వహిస్తున్న పాత్రను ప్రచారం చేయడం, యువతతో పాటు విద్యార్థిలోకంలో రామానుజన్ స్ఫూర్తిని రగల్చడానికి జాతీయ గణితశాస్త్ర దినం దోహదపడే విధంగా నిర్వహించడం జరుగుతోంది. అతి క్లిష్టమైన సంఖ్య సిద్ధాంతం, అనంత శ్రేణులు, కంటిన్యూడ్ ఫ్రాక్షన్స్, పార్టిషన్ థియరీ, రామానుజన్ నెంబర్ లాంటి పలు గణిత సూత్రాలను ప్రతిపాదించిన శ్రీనివాస రామానుజన్ గణిత ప్రతిభకు ప్రపంచ గణిత శాస్త్రవేత్తలు సహితం తమ అంగీకారాన్ని తెలుపడంతో భారతీయులందరికీ గర్వకారణం. ఉన్నత పాఠశాల విద్యను సహితం చక్కగా అభ్యసించని బాల గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ చూపిన గణిత ప్రతిభ మనల్ని ఆశ్చర్యానికి గురి చేస్తున్నది. 22 డిసెంబర్ 1887న నేటి తమిళ నాడు ఈరోడ్ పట్టణంలోని తమిళ అయ్యంగార్ బ్రాహ్మణ కుటుంబంలో కమలతమ్మల్ – కుప్పుస్వామి దంపతులకు జన్మించిన శ్రీనివాస రామానుజన్ చిన్నతనం నుంచే స్వయం–శిక్షణతో గణితంలో రాణించడం జరిగింది. పాఠశాల విద్యను కూడా ఒక పద్ధతిలో అభ్యసించక పోవడం, ఇతర సబ్జెక్టుల్లో మక్కువ చూపకపోవడంతో ఎలాంటి పట్టా పొందలేక పోయారు. తన 11వ ఏటి నుంచే త్రికోణమితి, జ్యామితి లాంటి గణిత అంశాల్లోఅత్యంత ప్రతిభ కనబర్చుతూ పలు గణిత ప్రతిపాదనలు చేస్తూ అనేక గుర్తింపులు పొందడం జరిగింది. మద్రాస్ యూనివర్సిటీ నుంచి స్కాలర్‌షిప్ పొందిన రామానుజన్ ఇతర సబ్జెక్టుల్లో ఆసక్తి చూపకపోవడంతో డిగ్రీ పొందలేకపోయారు. 1911లో ఇండియన్ మ్యాథ్స్ జర్నల్‌లో పరిశోధన వ్యాసాన్ని సమర్పించినా రామానుజన్ ప్రపంచ గణిత మేధావుల దృష్టిని ఆకర్షించగలిగారు.

1913లో బ్రిటీష్ గణిత శాస్త్రవేత్త జిహెచ్ హార్డీ దృష్టిని ఆకర్షించిన శ్రీనివాసన్ రామానుజన్ కేంబ్రిడ్జ్ ట్రినిటీ కళాశాల స్కాలర్‌షిప్‌ను పొంది 1914లో ఇంగ్లాండ్‌కు చేరి హార్డీతో కలిసి గణిత పరిశోధనలు చేయడం ప్రారంభించాడం, తాను ప్రతిపాదించిన గణితశాస్త్ర సిద్ధాంతాలు పలు అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితం కావడం, 1918లో రాయల్ సొసైటీ ఆఫ్ లండల్ సభ్యత్వం పొందడం జరిగింది. 1917లో టిబీ సోకడం, అనారోగ్యాల పాలుకావడంతో 1919లో భారత్‌కు తిరిగి వచ్చారు. తన 32వ ఏట 26 ఏప్రిల్ 1920 రోజు తుది శ్వాస విడిచిన రామానుజన్ రాసిన మూడు నోట్‌బుక్స్‌లో ప్రతిపాదితమయిన పలు గణిత అంశాలు నేటికీ శాస్త్రవేత్తలకు నేటికీ కొరకరాని కొయ్యలుగానే మిగిలిపోయాయి.

రామానుజన్ 137వ జన్మదిన వేడుకల శుభవేళ నేడు సమస్త భారత పౌర సమాజంతో పాటు ప్రపంచ ప్రఖ్యాత గణితవేత్తలా సహితం శ్రీనివాసన్ ప్రతిభకు సలాంలు కొడుతున్నారు. మూడు దశాబ్దాల కొద్ది కాలం పాటు మాత్రమే జీవించిన రామానుజన్ ప్రపంచ గణితశాస్త్ర పేజీల్లో సుస్థిర స్థానాన్ని పదిల పరుచుకొని ప్రపంచ యువతకు మార్గదర్శకులుగా, గణితశాస్త్ర అధ్యయనశీలురకు కూడా దేదీప్యమాన దారి దీపంగా నిలుస్తున్నారు.